# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27, డిసెంబర్ 2024 16 పేజీలు


## కన్నుల పండుగగా.. మండల పూజ మహోత్సవాలు పరిసమాప్తం



**పడిపూజలో.. అంబరనంటే సంబరాలు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నేటి యువతరంలో రోజు రోజుకు అధ్యాత్మిక భావాలు, అధ్యాత్మిక చింతనలు పెరిగిపోతున్నాయి.

16లో...

### సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు

# సర్వం సిద్ధం






**నేటి నుంచి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు**

**క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో ఇక్కడ నిర్వహిస్తున్నారు పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తి చేసుకుకున్నారు.

2 లో..

2వ పేజీలో...



### కరీంనగర్‌లో పర్యటించిన

# ఎమ్మెల్సీ అభ్యర్థి

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

2 లో..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయూతనిస్తానని,వారి అభ్యున్నతే నా ప్రధాన ధ్యేయమని ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ లోని వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి పలు ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొని వారు పాల్గొని మాట్లాడారు. పట్టభద్రుల అభివృద్ధికై అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని చెప్పారు. వారి కావలసిన వనరులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పధాన పయనించేందుకు కృషి చేస్తానన్నారు.



**వేములవాడ పట్టణ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆకస్మిక తనిఖీ చేసి రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తులు, వాహనాలు వేములవాడకి వస్తుంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు

# ప్రత్యేక చర్యలు

### మేడిపల్లి మార్కెట్ యార్డుకు

# స్థలం దొరకడం లేదా..?

**అధికారుల అలసత్వమా.. పాలకుల నిర్లక్ష్యమా...?**

**అద్దె భవనంలోనే మార్కెట్ కార్యాలయ నిర్వాహణ**

**ఎమ్మెల్యే చొరువతోనే మార్కెట్‌కు మోక్షం**

**నిర్మాణానికి రూ. 4కోట్ల 10లక్షలు నిధులు**

2 లో..

మేడిపల్లి, ప్రభాతవార్త : అధికారుల అలసత్వం.. పాలకుల నిర్లక్ష్యం.. రైతుల పట్ల చిన్నచూపుతో "అన్ని ఉన్న అల్లుని నోట్ల శని అన్న చందంగా" కోట్లాది రూపాయాలున్నా ఇప్పటి వరకు మేడిపల్లి మండలానికి ఇప్పటి వరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ లేకపోవడం విడ్డూరం.



# సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకు కున్నారు డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నారు. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత ఉంది. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.



## కరీంనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి

మొదటి పేజీ తరువాయి..

గురువారం కరీంనగర్ లోని వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి పలు ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొని వారు పాల్గొని మాట్లాడారు. పట్టభద్రుల అభివృద్ధికై అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని చెప్పారు. వారి కావలసిన వనరులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పథాన పయనించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒ ప్రైవేట్ వేడుక మందిరంలో పట్టభద్రులతో ముఖాముఖి నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో పట్టభద్రులను అన్ని రంగాలలో అభివృద్ధి వరుస్తానని, నిరుద్యోగ నిర్మూలనకై ప్రత్యేక ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తానని అన్నారు.. వారికి జీవనోపాధి కల్పించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని వారు చెప్పారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఆరోగ్య భీమా వర్తించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ ఉద్యోగాలు ఉద్యోగులకు వర్తిస్తున్న వివిధ పథకాలను వారికి కూడా అమలుపరిచేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు, పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డి మద్దతు మద్దతు ఇస్తామని, అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటించారు.

## పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడుతూ... స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నందికమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పై నా దృష్టికి రావడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు, పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని, ప్రస్తుతం ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5 మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్ల గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడిపల్లి మార్కెట్ యార్డుకు స్థలం దొరకడం లేదా..?

మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి మేడిపల్లి మండలంలో 27 గ్రామాలుండగా అన్నదాతల పంటల అమ్మకంలో ప్రధాన పాత్ర పోషించే వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి సొంత స్థలం లేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. గత పాలకవర్గం ఎస్సారెస్పీ కాలువ పక్కన స్థలం కోసం అన్వేషించినా మిషన్ భగీరథ ప్రధాన నీటి పైప్‌లైన్ అదే స్థలం నుండి వెళ్లడంతో ఆ పని అంతలోనే ఆగింది. మండలంలోని రైతులు వరి, మొక్కజొన్న, పసుపు, చెరుకు, కంది, పండ్లతోటల సాగు చేస్తున్నారని, పంటలు అమ్ముకోవడానికి మార్కెట్ అనుకూలంగా లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ యార్డ నిర్మాణం కోసం మార్కెట్ కమిటీలో రూ. 4కోట్ల 10లక్షల నిధులు ఉన్న స్థలం లేకపోవడం, స్థలం కేటాయింపులో అధికారుల అలసత్వం... ఇటు పాలకుల నిర్లక్ష్యం వెరసి మార్కెట్ కమిటీ మోక్షం లభించడం లేదు. గత 10సంవత్సరాల పాటూ వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేష్‌బాబు జర్మనీ దేశానికే అంకితమై మార్కెట్ యార్డ ఏర్పాటు విషయంలో శ్రద్ధ చూపలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా గెలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్కెట్ యార్డ ఏర్పాటుకు భీజం వేయాలని, జిల్లా కలెక్టర్‌తో స్థలం కేటాయించాలని రైతులు కోరుతున్నారు. ఈ మార్కెట్ యార్డుకు స్థలం కేటాయింపు, నిర్మాణానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ చూపుతారని మేడిపల్లి రైతులతో పాటూ మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు ఆశలు పెట్టుకున్నారు. ఏది ఏమైనప్పటికీ మేడిపల్లి అన్నదాతల చిరకాల కోరిక నెరవేర్చడంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. పాలక వర్గ సభ్యులు.. అధికారులు ముందుకురావాలని అన్నదాతలు విన్నవించుకుంటున్నారు.






**ఆదాయం ఉంది.. యార్డు లేదు...: మల్లారెడ్డి, రైతు**

మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మించడానికి ఆదాయం ఉందని, సొంత యార్డు లేకపోవడం విచారకమన్నారు. ఈ సంవత్సరమైనా రైతుల ప్రయోజనం కోసం యార్డు నిర్మాణం చేపట్టాలి.

**- అన్ని వసతులతో యార్డు నిర్మిస్తాం : మ్యాదం వినోద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్**



మండలంలోని అన్నదాతల ఆశలకు అనువుగా ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అండతో త్వరలోనే యార్డుకు స్థల సేకరణ చేయించి అన్ని వసతులతో వ్యవసాయ మార్కెట్ కమిటీని నిర్మిస్తామన్నారు.

# ఘనంగా వేం పుట్టినరోజు వేడుక

నెల్లికుదురు,డిసెంబర్ 26, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, మహబూబ్ మాజీ శాసన సభ్యులు వేం నరేందర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం వేం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డా. మురళినాయక్ ముఖ్య అతిథిగా, కేసముద్రం మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డితో కలిసి హాజరై జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, తూళ్ళ ప్రణయ్, ఆకుల నాగయ్య, రంగస్వామి, నల్ల యాకయ్య, ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



**ఇనుగుర్తి :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత, మార్కెట్ డైరెక్టర్ రాము, రావుల మల్లేషం గౌడ్, మామిడి జనార్దన్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజ్జునూరి బాబురావు, బైరు శ్రీనివాస్, కొట్టం మహేందర్, కొయ్యెడి యాకాంతం, మర్ద హరికృష్ణ, కాలేరు శివాజీ, ఇస్లావత్ చందూ, పాషా వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోనే...

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్య(ం)మా..?

### తీగెలు తెగి విద్యుత్ సరఫరా బంద్

నెల్లికుదురు,డిసెంబర్ 26, ప్రభాతవార్త

బస్టాండ్ సమీప పరిసరాల్లో విద్యుత్ తీగెలు తెగి విద్యుత్ సరఫరా బంద్ కాగా, ససరిచేసే విద్యుత్ అధికారులు స్పందించక, మండల కేంద్రంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్య(ం)మా..! కన్నులకు కట్టినట్టు కనపడ్డుండటం విశేశం. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని 2వ వార్డు పరిధిలో విద్యుత్ బల్బులు వెలగడం లేదని వారు ప్రజలకు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేసే సమయంలో కేబుల్‌వైరు లాగడంతో ప్రస్తుతం వైరు తుప్పుపట్టి పలుమార్లు గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సందర్భాలు అనేక ఉన్నాయని కాలని వాసులు వాపోతున్నారు. బస్టాండ్‌కు సమీపంలో ఉన్న ఈ వీధిలో వీధి దీపాలు లేకపోవడం రాత్రి వేళల్లో వీధి కుక్కలు, పాముల భయంతో ప్రజలు బయటకు వెళ్ళాలంటేనే భయపడ్డున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ అధికారులను ప్రజలు సంప్రదించగా, విద్యుత్ అధికారులు నూతనంగా విద్యుత్ తీగెలు ఏర్పాటు చేస్తె తాము వీధి దీపాలు అమర్చుతాయని చెపుతున్నారన్నారు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడి 2వ వార్డులో విద్యుత్ తీగెలు ఏర్పాటు చేసి, విద్యుత్ కాంతులను అందించి విష సర్పాలు, వీధి కుక్కల నుండి రక్షించాలని కోరుతున్నారు. మండల కేంద్రంలోనే ఈలాగే ఉంటే పల్లెల్లో విద్యుత్ అధికారుల పనితీరు ఏలా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయాలు

### -పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

బయ్యారం,డిసెంబర్26,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలో 250బెల్టుషాపులను నడిపిస్తూ మద్యం వ్యాపారులు అడ్డుఅదుపు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్యున్ని గుల్ల చేస్తున్నారని న్యూడెమోక్రసి బయ్యారం సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లిలో బెల్టుషాపులను రద్దు చేయాలని మహిళలతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్‌షాపుల యాజమాన్యం ఒక్కో మద్యం సీసాకు ఎమ్మార్పి ధర కంటే 20నుండి 30 అధనంగా వసూలు చేస్తున్నారని దీంతో బెల్టుషాపుల వారు మరో 20అధనంగా వసూలు చేస్తున్నారని అన్నారు. మద్యం వ్యాపారులు సిండికేట్ అయి సామాన్య ప్రజలను విచ్చలవిడిగా దోచుకుంటు న్నారన్నారు. వైన్‌షాపుల వారు రోజు ఆటోలలో మండలంలోని పలు గ్రామాలకు మద్యాన్ని తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా దెబ్బతీస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని తక్షణమే సిండికేట్ మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నర్సింహా, గంగారపు బిక్షపతి, చింతా కృష్ణ, చంద్రయ్య, భూక్యా రాము, కుక్కమూడి జనార్దన్, పూనెం వెంకటేశ్వర్లు, కంబాలపల్లి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే అవకతవకలపై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత నెల రోజుల నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్నటువంటి అనేక సంఘటనలపై, అనేక రకమైన అనుమానాలు, లక్షలాది మంది హిందువుల యొక్క ఇలవేల్పైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పుణ్యక్షేత్రము గత నెల రోజుల క్రిందట స్వయాన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సిఫార్సు లెటర్ మీద గీసుకొండ మండలానికి సంబంధించిన ఒక వ్యక్తి అనామకమైన ఊరు పేరు లేని ఒక గోశాల ద్వారా వేములవాడ నుండి దాదాపు 60 కోడెలను తరలించడం, దానిలో దాదాపు 30 కోడెలను గోవద శాలకు అమ్ముకోవడం జరిగిన విషయంలో గీసుకొండ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు కావడం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై వేములవాడ దేవాలయ అధికారులు కానీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. అదే విధంగా చూసుకుంటే స్వయానా ముఖ్యమంత్రి భోజనం ఖరీదు 32,000 అని చెప్పి అనేక మీడియా కథనాలలో వార్తలు రావడం జరిగిందని, దీనిపై వార్తలు వచ్చిన వెంటనే దేవాలయ అధికారులు మాకు సంబంధం లేదు అని చెప్పి ఒక లేఖ కూడా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఆరోజు జరిగినటువంటి సంఘటనపై అక్కడే ఉన్నటువంటి సీసీ ఫుటేజీలను విడుదల చేసి మీ చిత్తశుద్ధిని ప్రజల్లో చాటుకోవాలని చెప్పి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా నిన్నటి రోజున క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని కొంతమంది వ్యక్తులు అన్యమత ప్రచారం చేస్తూ దేవాలయ ప్రాంగణంలో మాంసాహార భోజనాలను పంపిణీ చేసి దేవాలయ పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న కూడా కనీసం దేవాలయ అధికారులు స్పందించకపోవడం అక్కడ ఉన్నటువంటి సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడం తీరు చూస్తుంటే పూర్తిగా దేవాలయం మీద అనేక రకమైన మతపరమైన దాడులు జరుగుతున్నా కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం, జరిగినటువంటి సంఘటన మీద పోలీస్ స్టేషన్ లో వేములవాడ బీజేపీ పార్టీ పక్షాన కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన మీద విచారణ జరిపి ఆ సంఘటనకు వెనుక ఉన్న అసలైన బాధ్యులు ఎవరు, వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని చెప్పి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, అదే విధంగా ఇలాంటి సంఘటనలను జరుగుతున్న కనీసం స్పందించకుండా ఉన్న ఈవో ని వెంటనే విధుల నుంచి తొలగించి ఇంత పెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి కలెక్టర్ స్థాయి అధికారిని ఈవోగా నియమించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ప్రజలు, హిందువులు ఒకసారి ఆలోచించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వాసం మల్లేశం, రేగుల రాజ్ కుమార్, నామాల శేఖర్, బిళ్ల కృష్ణ, నేరేళ్ల సాయి, మానిండ్ల లక్ష్మిరాజం, రేగుల శ్రీకాంత్, మెయిలారం శ్రీనివాస్, చిలువేరి బాబు, కొరెపు నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, కొరెపు వెంకటేష్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పెళ్లికూతురు అన్నయ్య వీరంగం

**-పోలీసులపై దాడి**

**-పోలీస్ వాహనం ధ్వంసం**

**-కేసు నమోదు**

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పెళ్లి వేడుకలలో పెళ్లికూతురు అన్నయ్య మద్యం మత్తులో వీరంగం సృష్టించి పోలీసులపై దాడికి పాల్పడ్డాడు పోలీసులను గాయపరిచి పోలీసు వాహనాన్ని రాయితో ధ్వంసం చేశారు ఈ మేరకు ఎస్సై గొల్లపల్లి అనూష అతనిపై కేసు నమోదు చేశారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణంలోని జి.ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఒక వివాహ వేడుక జరగడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరయ్యారు పోలీసులు ఎమ్మెల్యే కు బందోబస్తుగా ఇద్దరు కానిస్టేబుళ్లను పంపించారు పెళ్లికూతురు అన్నయ్య మండల శ్రీనివాస్ మద్యం మత్తులో వీరంగం సృష్టించారు ఆ సమయంలో పోలీసులు వద్దు అని వారించగా కానిస్టేబుల్ నరసరావు పై దాడికి పాల్పడ్డాడువెంటనే కానిస్టేబుళ్లు ఎస్ఐకి సమాచారం అందించడంతో ఫంక్షన్ హాల్ కి ఎస్సై చేరుకున్నారు ఎస్ఐపై కూడా దాడి చేశారు ఎస్సై గొల్లపల్లి అనూష కు కుడిచేయికి గాయం అయింది అలాగే ఇన్నోవా పోలీస్ వాహనంపై రాయితో విసరగా అద్దం పగిలి ధ్వంసం అయింది పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు కేసు నమోదు చేశామని ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు

# పేకాట రాయుళ్ల అరెస్ట్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులోని బట్టల చెరువు సమీపంలో పేకాట ఆడుతున్న పలువురిని గురువారము అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు చెరువు వద్దకు వెళ్లగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు వివరిం చారు. పట్టుపడ్డ వారి నుండి రూ. 8850 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు బైకులను , స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పేకాట ఆడిన వారిపై చర్యలు తప్పవన్నారు. పేకాట ఆడుతున్న వారి సమాచారం అందించాలన్నారు. పేకాట ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి, మల్లేశం లతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

**- ఒకరు మృతి.... ముగ్గురికి తీవ్ర గాయాలు**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.... ఫిర్యాది గిన్నె ప్రగతి కుమార్ గణేష్ నగర్ కరీంనగర్ అను అతడు పిఎస్ కు వచ్చి తన బాబాయి పోలే గట్టయ్య వేములవాడలో తన తమ్ముడు పోలే ప్రసాద్ నూతన ఇంటి గడప కార్యక్రమానికి తన కారు నెంబర్ ఏపీ 20 ఏఎల్ 4519 హుందాయి గల కారులో వేములవాడకు వెళ్లి తిరిగి కరీంనగర్ కు వస్తుండగా గురువారం ఉదయం 9 గంటలకు వెంకట్రావుపల్లి గ్రామం వద్ద ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుపై ఏపీ 01 డబ్ల్యూ 0437 గల లారీని నిర్లక్ష్యయంగా రోడ్డుపై నిలుపగా కారులో ప్రయాణిస్తున్న ఫిర్యాది గట్టయ్య నడుపుతున్న కారు అదుపుతప్పి అట్టి లారీకి వెనక నుండి ఢీకొంది, గట్టయ్య తలకు, ఛాతిలో రక్త గాయాలు కాగా అందులో ప్రయాణిస్తున్న అశోక్ కు తలకు ఇతర చోట్ల గాయాలు అయ్యాయని, అందులో ఉన్న మరో మహిళ అహల్యకు రెండు కళ్ళకు దెబ్బలు తగిలాయి. చిన్నమ్మ మంగకు తలకు, ఇతర చోట్ల రక్త గాయాలు కాగా కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. కాగా మంగ చనిపోయిందని, ఇంకా ముగ్గురు వ్యక్తులు మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, గిన్నె ప్రగతి కుమార్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీకి యత్నం

**- సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు**

చందుర్తి డిసెంబర్ 26 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు.ఆలయ అర్చకులు, స్థానికులు కథనం ప్రకారం ఆలయ ఆవరణలో ఉన్న హుండీని దొంగలు పగులగొట్టేందుకు యత్నించారు. హుండి పగుల గొట్టేందుకు రెండు ఇనుపరాళ్లతో పాటు సుత్తెను తీసుకు వచ్చారు. హుండి తెరుచుకోక పోవడంతో విసిగెత్తిన దొంగలు తీసుకు వచ్చిన ఇనుప సామాగ్రిని అక్కడే వదిలేసి వెళ్లారు. సంఘటన స్థలంలో లభ్యమైన ఇనుప రాళ్లపై వెలిముద్రలు గుర్తించేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో వెనుదిరిగారు. ఆలయంలో దొంగతనానికి యత్నించిన తీరుపై చందుర్తి ఎస్సై బొమ్మనవేణి అంజయ్యతో పాటు ప్రొబేషనరీ ఎస్సై అనిల్ విచారణ చేపట్టారు. ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు, ఆలయ కమిటీ ఛైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, సంఘటన స్థలంలో లభ్యమైన ఇనుప వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా ఆలయంలో దొంగతనం జరిగిందని గ్రామస్తులు తెలిపారు,

# ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మానసిక వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గొల్లపల్లి మండలంలోని బిబిరాజ్పల్లి గ్రామానికి చెందిన దొనకొండ గంగాధర్(23) ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఎస్సై చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గంగాధర్ గత కొన్ని సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయం లో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో గల ఫ్యాన్ కి ఉరివేసుకుని మరణించాడని అతని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# భార్య భర్తలపై వ్యక్తుల దాడి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వేములవాడ రోడ్‌లో రహదారి పక్క కారు పార్కింగ్ చేయగా పార్కింగ్ చేసిన భార్యభర్తలపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం చందుర్తి మండలం లింగంపేట్ గ్రామానికి చెందిన దేవరాజ్ తన భార్య ఇద్దరు కూతుర్లతో కలిసి కోరుట్లలో తన అత్తగారింటికి వస్తున్న క్రమంలో వేములవాడ రోడ్ తాండ్రియాల ఎస్‌బీఐ బ్రాంచి వద్ద మార్కెట్‌లో కూరగాయలు కొనేందుకు కారు పక్కన పార్క్ చేసి దిగారు. కూరగాయలు కొంటున్న సమయంలో తమ దుకాణం ముందు కారు అపుతారా అంటూ ముగ్గురు వ్యక్తులు దేవరాజ్‌పై దాడికి దిగారు. గమనించిన అతని భార్య వారించే ప్రయత్నం చేయగా ఆమెపు దాడి చేసి గాయపర్చి, కారు వెనుక సీట్‌లో కూర్చున్న ఇద్దరి కూతుళ్లపై చేయి చేసుకొని కారు అద్దాలు పగులగొట్టారు. ఊహించని సంఘటనతో భయభ్రాంతులకు గురైన దేవరాజ్ భార్య పోలీసుస్టేషన్‌కు వెళ్లి దాడిని వివరించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గొడవకు గల కారణాలు అడిగి తెలుసుకొని, దేవరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# శ్రీ గాధలో రూ. 25 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. గురువారము సాయంత్రము గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామంలో రూ. 25 లక్షలతో ఎస్డిఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన అంగన్వాడి భవన నిర్మాణం. ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరి గోడ తదితర నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పదేండ్ల బీ ఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి అప్పులు మిగిల్చిందని అన్నారు. వారి పాలనలో అవినీతి పరమ విధిగా పాలన కొనసాగిందని ఆరోపించారు. బిఆర్ఎస్ హాయంలో జరిగిన ఒక్కొక్క అవినీతి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము బయటకు తీస్తుండడం జీర్ణించుకోలేని ఆ నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పుష్ప బెనిఫిట్ షోలో జరిగిన సంఘటనలో అల్లు అర్జున్ వైపు మాట్లాడిన కేటీఆర్ తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజును ఇప్పటివరకు పరామర్శించలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని పలు సినీ స్టూడియోలను తొలగిస్తామని ప్రగల్భాలు పలికి వారి వద్ద కోట్ల రూపాయలు దండుకున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి అప్పులు మిగిల్చారని వారు చేసిన అప్పులు తీర్చడానికి నెలకు రూ.6.25 కోట్లు చెల్లించవలసిన వస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు వారు చేసిన అప్పులు చెల్లిస్తూ మరోవైపు అభివృద్ధి సంక్షేమ వైపు పనిచేస్తుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని నాలుగేళ్ల ప్రభుత్వ హాయంలో ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క అభివృద్ధి జరపడానికి ప్రభుత్వము కృషి చేసిందన్నారు. సంక్రాంతి తర్వాత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు పెట్టుబడి సాయం అందించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్. గ్రామ శాఖ అధ్యక్షులు రాజు. లింగన్నపేట ప్రభుత్వ వైద్యాధికారి రమేష్, నాయకులు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, కత్తుల బాబు లతోపాటు పలువురు నాయకులు అంగన్వాడి టీచర్లు మహిళా సంఘం సభ్యులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



## సీఎంసహాయ నిధిచెక్కులను పంపిణి చేసిన సుజిత్ రావు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని సుజిత్ రావు గారు అన్నారు.గురువారం మెట్ పల్లి లోని వారి నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఇద్దరి లబ్ధిదారులకు ..రూ 1,00,000 ఒక లక్ష రూపాయల విలువ గల చెక్కులను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లబ్ధిదారులకు అందచేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మహమ్మద్ రహీమ్,కల్లెడ గంగాధర్,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,అల్లా బకాష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కోసం వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృషి

**జన్మదిన శుభాకాంక్షలు తె లిపిన వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త: తె లంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెన్నంటే ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం తన శక్తి యుక్తులను వేం నరేందర్ రెడ్డి ఉపయోగిస్తున్నారని చెప్పారు. గురువారం ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు రాజేందర్ రావు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు మరింత శక్తి సామర్థ్యాలను దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. నరేందర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజాసేవలో మరింత విస్తృతంగా పాల్గొనేలా దేవుడు శక్తిని ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడంలో వేం నరేందర్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందన్నారు.

## సింగరేణి జిఎంకు ఐఎన్టీయూసీ వినతిపత్రం

**భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త**

సింగరేణి ఉద్యోగులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ కోత విధించరాదని కోరుతూ గురువారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కు ఐఎన్టీయూసీ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి డివిజన్లో అండర్ గ్రౌండ్ మైన్స్ లో పనిచేయుచున్న సింగరేణి ఉద్యోగులు, కంపెనీ అవసర నిమిత్తమై సర్ఫేస్ లో పనిచేస్తే వారి యొక్క అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కట్ చేస్తున్నారని అన్నారు. దీనిని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తున్నదని, అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కార్మికులకు కంపెనీ అవసర నిమిత్తమై సర్ఫేస్ లో పనిచేస్తే యధావిధిగా అండర్ గ్రౌండ్ అలవెన్స్ ను కట్టించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేందర్ బ్రాంచ్ సెక్రటరీ బొడ్డు అశోక్ చర్చలు పాల్గొన్నారు.



## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య

**జనగామ, డిసెంబరు 26 ప్రభాతవార్త :**



ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ రావుల తిరుమల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా అక్రమ అరెస్టులు చేయిస్తుందని, హామీల అమలుకోసం ప్రశ్నిస్తున్న నాయకులపై అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నారని, నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టులు చేస్తున్నారన్నారు. అరెస్టులకు భయపడేవారు ఎవరూ లేరని ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ దుర్మార్గమైన చర్య అని, శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

## ఆలయ ప్రధాన అర్చకులు అద్దంకి తాతాచార్యులు మృతి

**లింగాలఘణపురం, డిసెంబరు26 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ శివారు శ్రీనివాస కాలనీ దాసాంజనేయ ఆలయప్రధాన అర్చకులు శ్రీమాన్ అద్దంకి తాతాచార్యులు(64) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురానికి చెందిన తాతాచార్యులు గత 20 సంవత్సరముల నుండి జనగామ పట్టణ ఏబీవీ కళాశాలలో సంస్కృత అధ్యాపకులుగా విధులు నిర్వర్తించారు. ఆయన పార్థివదేహానికి శ్రీనివాస కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు చెట్టిపల్లి నరేందర్‌రెడ్డి, పాశం శ్రీనివాస్ కార్యవర్గంతోపాటు ఎ.బి.వి. జూనియర్ జూనియర్ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, నరసింహారావు, అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎన్నికల హామిలను అమలు చేయాలి

**మరిపెడ, ప్రభాతవార్త,**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఎన్నికల హామిలను ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి పునరాలోచన చేసి ఇచ్చిన హామిలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి వ్వాలన్నారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కొక్కు శ్రీదేవి, ఐద్వా మండల నాయకురాలు బాణాల రాజన్న, ఎల్లమ్మ, వెంకటమ్మ, అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షుడికి సన్మానం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

ఇబ్రహీంపట్నం మండల మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా



నూతనంగా ఎన్నికైన కంతం రమేష్ ను గురువారం డబ్బా గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఉన్నత పదవులు పొందుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నాందుకు ఈ సందర్భంగా రమేష్ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, జాన శంకర్, దేశెట్టి జీవన్, గోపి రాజేందర్, గుండు రమేష్, డాక్టర్ శ్రీధర్, బైన మల్లేష్, కంతం దేవన్న, తేలు రమేష్, పుప్పాల గంగ మల్లయ్య, దుద్దుల మైపాల్, పుప్పాల చిన్న కాశన్న, శ్రీరామ్ రమేష్, రాడే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :**

సుజిత్ రావు నివాసం లో ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) శ్రీ వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్కుల విజయ్ పటేల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోల్కం శివ, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ ఉపాధ్యక్షులు సమీర్ సర్కార్, యండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్,మోక్షిత్,మణిదీప్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంక్ తుంగూర్ బ్రాంచ్ నూతన శాఖ ప్రారంభం

ప్రభాత వార్త, బీర్పూర్ :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కార్యాలయాన్ని యూనియన్ బ్యాంక్ రీజియన్ హెడ్ శ్రీమతి అరుణ సావిత గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో యూనియన్ బ్యాంక్ ఇప్పటికే 19 శాఖలతో రూ. 4000 కోట్ల వ్యాపారాన్ని కొనసాగిస్తోందని, ఈ కొత్త శాఖ ప్రారంభంతో యూనియన్ బ్యాంక్ శాఖల సంఖ్య 20కి చేరుకుందని తెలిపారు. ఆమె ప్రసంగంలో యూనియన్ బ్యాంక్ ఉత్పత్తులు, సేవలపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా రైతు రుణాలు, స్వయం సహాయక సమూహాల రుణాలను యూనియన్ బ్యాంక్ ప్రధానంగా ప్రోత్సహిస్తుందని వివరించారు. గ్రామస్తులు మరియు రైతులు ఈ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటూ పిలుపునిచ్చారు. యూనియన్ బ్యాంక్ తన సేవలను గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయడంలో నిత్యం కృషి చేస్తోంది. రైతుల ఆర్థిక అవసరాలను తీర్చడంతో పాటు స్వయం సహాయక సంఘాలకు రుణాల ద్వారా మహిళా సాధికారతకు తోడ్పడటంలో యూనియన్ బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోంది. గ్రామస్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని బ్యాంక్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ జి. రామకుమార్, కొత్తగా నియమితమైన బ్యాంక్ మేనేజర్ శ్రీ రవి కుమార్, తుంగూర్ గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## ఘనంగా శత జయంతి ఉత్సవాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణ కేంద్రంలోని టవర్ సర్కిల్లో సీనియర్ నాయకులు అనసూయ గురువారం జెండా ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్, నాయకులు వెన్న మహేష్.శ్రీ గాధా దేవదాసు. మాడిశెట్టి కిరణ్. ఎండి అక్రమ్, ఎండి చాంద్ ఖాన్ ఓంకార్ ఆసిఫ్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మహిళకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 26 :



మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని హోటల్ లో మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు ప్రజెంటేషన్ భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన సామాజికవేత్త బీరెల్లి స్వప్న కి ఉమెన్ టాప్ 20లో 15 వ స్థానం దక్కింది ఇందుకుగాను మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రాండ్ ప్రోగ్రాంలో ఇమ్మడ్డి శివ కుమార్ చేతిలో మీదుగా మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ బీరెల్లి స్వప్న అవార్డు అందుకున్నారు. బీరెల్లి స్వప్న మాట్లాడుతూ తనకు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ అవార్డు అందించినందుకు మానేపల్లి జ్యువెలర్స్, వారాహి సిల్క్స్, ఇమ్మడ్డి ఫౌండేషన్ కు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రముఖులు అభినందించారు

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి ధన్యవాదాలు తెలిపిన ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరుపున పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్‌రెడ్డి ని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మన రాష్ట్రం తరుపున కర్నాటక రాష్ట్రంలోని బెల్గాంలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గురించి దేశ ప్రజల కష్టాల విషంలో ఇబ్బందిలలో చర్చించే అవకాశంలో ఆహ్వానించినందుకు జగిత్యాల జిల్లా పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు.

## ఘనంగా వీర బాలల దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పరిధిలోని తారక రామ నగర్ లోని గురుద్వారాలో బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించి గురుద్వారాలో సిక్కు సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26వ తేదీన వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించి బాలురులలో దేశభక్తి, దైవభక్తి పెంపొదించవలెనని అన్నారు. ఈకార్యక్రమంలోజిల్లా ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాగిల్ల సత్యనారాయణ, యాదగిరి బాబు కార్యక్రమ సహా ఇంచార్జ్ కస్తూరి సత్యం జిల్లా అధికార ప్రతినిధులు మర్రిపెల్లి సత్యమ్, భూమి రమణ కుమార్ కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్ ,మాజీ కౌన్సిలర్ కాయితి శంకర్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా పట్టాద అక్షరాలు దురిశెట్టి మమత, సింగం పద్మ, మామిడాల కవిత బూత్ అధ్యక్షులు ఆనంద్ సింగ్, సిక్కు మతపెద్దలు ప్రేమ్ సింగ్, రాజు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల ప్రధానం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం మోటంపల్లికి చెందిన సుందరగిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ (కరీంనగర్ డైరీ)సభ్యుడు గుడిపల్లి రాజు కూతురు అఖిల వివాహం సందర్భంగా కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో గురువారం రోజున పుస్తె మట్టెలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షుడు పిట్టల తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరు మాట్లాడుతూ సంస్థ లో నిత్యం పాలు పోసే సభ్యులు డైరీ నిబంధనల మేరకు సభ్యుడి కుటుంబం లోని కుమార్తె వివాహానికి ఈ పుస్తె మట్టెలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తాళ్లపల్లి సంపత్, గండికోట చిన్నశ్రీనివాస్, బట్టు మల్లయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, వత్తెం రమేష్, గందే రాజు, కాశబోయిన రమేష్,ఎనగంధుల శారద, కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, డైరీ సిబ్బంది వెంకటేష్, గంగరాజు, రాజ్ కుమార్ పలువురు రైతులు హాజరయ్యారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### ఎల్ఎండిలో తీవ్ర విషాదం..

### ఒకరు మృతి...మరో ఇద్దరి పరిస్థితి విషమం.

తిమ్మాపూర్,ప్రభాతవార్త :కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీకి చెందిన పోలవేణి గట్టుబాబు(60),భార్య మంగ(50), మాశెట్టి అశోక్(58),భార్య అహల్య(55) ఒకే కుటుంబానికి చెందిన 4గురు వ్యక్తులు గురు వారం ఉదయం వారి సొంత వాహనం (కారు)లో వేములవాడకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద ప్రమాద వశాత్తు ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టగా, ఈ ప్రమా దంలో మంగ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెంద



గా, మిగతా ముగ్గురికి తీవ్ర రక్తస్రావం, గాయాలు కాగా, వెంటనే క్షతగాత్రులను కరీంనగర్ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నా రు. వారిలో మరో ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉంది. దీనితో బాధిత కుటుంబాలతో పాటు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

## నిషేధిత గుడుంబా పట్టివేత


తరిగొప్పుల, డిసెంబరు 26 ప్రభాతవార్త :

మండలపరిధిలోని బొత్తలపర్రె గ్రామంలో గురువారం పోలీసులు తనిఖీ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన భూక్య సమ్మి (50) అనే మహిళ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ చేసి విక్రయిస్తుందని సమాచారం తెలుసుకొని ఆమె వద్ద 4లీటర్ల సారా పట్టుకొని సీజ్ చేసి సమ్మిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జి.శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వ నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ

- మహిషాసుర దహనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



డిసెంబర్ 26 జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజ సందర్భంగా గురువ్వార స్వామివారి శోభాయాత్ర, మహిషాసుర దహనంను అయ్యప్పా దీక్షపరులు నిర్వహించారు. అంతకుముందు ప్రధాన వ్యాపార కూడలి టవర్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా అయ్యప్ప ఆలయం వరకు పెద్దాపులి వాహనంపై స్వామివారి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసానిచ్చింది

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోరుట్ల, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు చర్యలు చేపట్టిందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జీఎస్ గార్డెన్స్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటిజెన్స్ పిలుపు ప్రారంభ మాస పత్రికలను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరి అశోక్‌కుమార్, హన్మంతరెడ్డి, యాకూబ్, శివానందం, రాజమోహన్, ప్రభాకర్, నాగేందర్‌గరెడ్డి, మహబూబ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతికి గోవిందారం బీఆర్ఎస్ ఆర్థిక సాయం

భీమారం, ప్రభాతవార్త

మండలంలోని గోవిందారాం గ్రామానికి చెందిన రుద్రంగి సౌమ్య వివాహానికి గోవిందారం బీఆర్ఎస్ గ్రామ శాఖ తరుపున మాజీ జడ్పీటీసీ నెల్లుట్ల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈరవేని గంగాధర్, చీటి దిలీప్‌రావు, సతీష్‌రావు, సురేష్‌రావు, పరమేశ్వర్‌రావు, రాజులు రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీటి సతీష్, బందెల రాజు, లచ్చయ్య, శ్రీనివాస్, నర్సయ్య, బుచ్చిరాజం, పోసయ్య, రాజం, రాజు, గంగరాజం, మని, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో గురువారం రోజున పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కుందాం. ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వ హించుకోవాలని, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూత న సంవత్సర వేడుకల సందర్భంగా జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్, డ్రంక్ డ్రైవ్ లు ముమ్మురంగా నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు తమ ఇండ్ల వద్దే ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని జూలపల్లి ఇన్చార్జి ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# పంట రక్షణకి అక్రమ విద్యుత్ కనెక్షన్ ఇవ్వొద్దు

శాయంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

:పంట రక్షణకి, రైతులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వద్దని ఎన్పీడీసీఎల్ ఏఈ చందులాల్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ అడవి పందుల బెడద నుండి పంటను కాపాడుకోవడానికి 11 కెవి విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని తెలిపారు. శాయంపేట మండలం గోవిందాపురం గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లకి విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారని, అడవి పందులు తాకగానే విద్యుత్ ప్రమాదంలో పందులు మరణిస్తున్నాయని, విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అన్నారు. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో విద్యుత్ ని క్రమబద్ధీకరించినందుకు వచ్చే విద్యుత్ సిబ్బంది కూడా ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలలో ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖకు ఎలాంటి సంబంధం ఉండదని రైతులకి పేర్కొన్నారు. రైతులందరూ సహకరించి విద్యుత్ మెయిన్ వైర్ల నుండి అక్రమ విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఆలయ ప్రాంగణ పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో శుక్రవారం శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప జాతర సందర్భంగా ఆలయ పరిసరాలను మెట్‌పల్లి డీఎస్పీ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా జాతర సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులకు, పోలీసులకు పలు సూచనలిచ్చారు. ఆయన వెంట ఎస్సై శ్రీకాంత్, ఆలయ నిర్వాహకులున్నారు.

# లక్ష డప్పులు, వెయ్యి గొంతులతో భారీ ప్రదర్శన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ కోసం 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకొని మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన కళా నాయకుల కవాతుకు మహా ప్రదర్శ నిర్వాహణ కమిటీ అధ్యక్షుడుఏ ఏపూరి సోమన్న, జిల్లా అధ్యక్షులు మారంపల్లి శ్రీధర్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నియోజకవర్గ మహా ప్రదర్శన నిర్వాహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ రామంచ భరత్, ఎంఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, మాదిగ కళా నాయకుల కవాతు రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ పాల్గొంటారని, కోరుట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల అన్ని గ్రామాల కవులు, రచయితలు గాయకులు డప్పు కళా బృందాల నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాదిగ సంఘాల అధ్యక్షుడు ఎ గ్ర శంకర్, పట్టణ ఇంచార్జీ మోర్తాడ్ రాజశేఖర్, డివిజన్ ఇంచార్జీ శనిగారు వినోద్, నాయకులు కుంటాల శ్రీనివాస్, చిట్యాల మహేష్, కిరణ్, నితిన్, కిరణ్‌కుమార్, వంశీ, అభిషేక్, శంకర్, నరేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఆల్ ఇండియా అథ్లెటిక్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 26 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా అథ్లెటిక్ మహిళల పురుషుల జట్టును ఎంపిక చేసినట్టు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. భువనేశ్వర్ కెఐఎస్ ఎస్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ క్రీడాకారులు పాల్గొంటారని క్రీడా కార్యదర్శి తెలిపారు. క్రీడాకారులకు కేయూ విసి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-ట్రెంగా జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా**

పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని (కాప్రా) రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రెంగా జిల్లా అధ్యక్షుడు భూక్య కస్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వాహణలో భాగంగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తుండగా ఆర్‌పై దుండగులు దాడికి పాల్పడడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కోరుట్ల వార్త

# శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గురువారం భూమిపూజ చేశారు. బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధులు రూ. 7లక్షలు విడుదల కాగా ఇట్టి నిధులతో భవన నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే సీపీఐ ధ్యేయం

కోరుట్ల, ప్రభాతవార్త





శ్రమజీవుల హక్కుల రక్షణ అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా సమ సమాజ స్థాపనే ధ్యేయంగా అనునిత్యం పేదల పక్షాన పోరాడింది కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ జిల్లా నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శతజయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం సి.ప్రభాకర్ భవన్‌లో సీపీఐ జెండాను ఎగురవేసి అమరవీరులకు ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు మాట్లాడుతూ భారతదేశంలో 25డిసెంబర్ 1925ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100సంవత్సరాలలోని అడుగుపెడుతున్న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి.మౌలానా, నేతలు ముక్రం, ఉస్మాన్, రాధ, రాంబాబు, సాంబార్, మహేష్, గంగాధర్, రమేష్, వంశీకృష్ణ, సమీర్, పోశెట్టి, మనోహర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ పల్లెల్లో ఇంటింటా కొలువై ఉన్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు పండుగను విదేశాల్లో మొదటిసారిగా నిర్వహించారు. శ్రీరేణుక ఎల్లమ్మ యూఏఈ సంఘం ఆధ్వర్యంలో, స్పార్క్ మీడియా ఈవెంట్ మేనేజ్మెంట్తో జరుగగా తెలంగాణ ఫోక్ సింగ్ లల్లయిలే మహేష్ పాల్గొని పాటలు పాడారు. ఈ వేడుకల్లో 12వందల మంది హాజరు కాగా ఒగ్గు కళాకారుల లగ్గం పట్నం, నాగవెల్లి పట్నం, పూజల విధానాలు, తెలంగాణ పల్లెల్ని కళ్లకు కట్టినట్లు చూపారు. ఈ ఎల్లమ్మ బోనాల కార్యక్రమానికి బత్తిని సంజీవ్, పల్లి రాజశేఖర్, వన్నెల భూమేష్, అరుణ్, లావణ్య, భూమేష్, శేఖర్‌లు ఆర్థిక సహాయం అందించినట్లు కోరెపు మల్లేష్ తెలిపారు.



# సిరిసిల్ల అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మండల పూజ



సిరిసిల్ల ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణంలో గురువారం రోజు ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల పూజను పూజ్యులు దైవ స్వరూపులు శ్రీశ్రీశ్రీ రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయం నుండి అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తి అయ్యప్ప రథం పైన సిరిసిల్ల పురవీధుల గుండా భక్తులకు దర్శనార్థం మేళా తాళాల మధ్య ఊరేగింపుగా అయ్యప్ప స్వాములు అందరూ భజనలు చేసుకుంటూ వెళ్లారు. అయ్యప్ప స్వామిని ఊరేగింపుగా తీసుకొని ప్రధాన వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. అయ్యప్ప స్వామికి మహిళ భక్తులు మంగళహారతులతో కొబ్బరికాయలతో స్వాగతం పలికారు. అనంతరం శోభయాత్ర ఆలయానికి చేరుకోవడంతో శ్రీ శ్రీ శ్రీ దైవ స్వరూపులు రాచ విద్యాసాగర్ గురు స్వామి వారిచే 18 మెట్లును వెలిగించారు. ఈ మండల పూజలో అయ్యప్ప పాటలతో గాన గంధర్వులు గుర్రం దేవదాస్ గురుస్వామి, దండు కరుణాకర్ లు తన్వయత్వంతో భక్తులు ఆనందంతో భజనలు చేశారు. పూజా అనంతరం మాల ధరించిన అయ్యప్ప స్వాములు తీర్థ ప్రసాదాలు స్వీకరించి బిక్ష చేశారు. సివిల్ అయ్యప్పలు కూడా ఈ అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వందల మంది భక్తులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26 రోజున శబరిమలలో కూడా మండల పూజా కార్యక్రమం నిర్వస్తారు. ఇక్కడ కూడా ఇదే రోజు దేవాలయంలో మండల పూజ నిర్వహిస్తారు. ఇంతటి గొప్ప కార్యక్రమంను శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఫౌండర్ మరియు చైర్మన్ శ్రీ శ్రీ శ్రీ పూజ్యులు దైవ స్వరూపులు రాచ విద్యాసాగర్ గురుస్వామి నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రమేష్ పంతులు గురుస్వామి మరియు దేవా లయం డైరెక్టర్లు కూన సురేష్ గురుస్వామి, విశ్వనాథ్ గురు స్వామి, ప్రయాకర్ మధుకర్ గురుస్వామి, గడ్డం భగవాన్, మ్యాన ప్రసాద్ గురు స్వామి, మచ్చ శ్రీనివాస్ గురుస్వామి, కొండి నారాయణ గురుస్వాములు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ వైపు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

తంగళ్ళపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో అశ్వినీ హాస్పటల్ వారి సౌజన్యంతో మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చీర్లవంచ గ్రామం నిరాదరణకు గురైనది అన్నారు. ఉద్యమ సమయం నుండి చీర్లవంచ గ్రామంతో అవినాభావ సంబంధం ఉంది అని తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేయవలసిన హెల్త్ సబ్ సెంటర్ ను వేములవాడకు తరలించారు అని పేర్కొన్నారు. మిడ్ మానేరు నిర్మాణంలో మీ త్యాగాలు వెలకట్టలేనివి అని అన్నారు. గత ప్రభుత్వ పాలకులు గ్రామాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకొని విలక్షణమైన తీర్పు ఇచ్చి, ప్రజా ప్రభుత్వానికి మద్దతిచ్చరు అని అన్నారు. వైద్యం చేసుకోడానికి పట్టణానికి వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ఇక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, డాక్టర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగు మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం, గంగు కొండయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు రాము, జలంధర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మునిగల రాజు, తిరుపతిరెడ్డి, బాలసాని శ్రీనివాస్, ప్రశాంత్, మహిపాల్, అశ్వినీ హాస్పటల్ డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ కార్మికుల టోకెన్ సమ్మె

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల పంచాయతీ కార్మికులు రెండు రోజులు టోకెన్ సమ్మెకు దిగారు. సమ్మెకు సంబంధించిన నోటీసును మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధికారి అనుముల రాజేందర్ కు గురువారం అందజేశారు. సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ వేతనాల ద్వారా చెల్లించాలని సమ్మె నోటీసులో కోరారు. రెండో పిఆర్సి వేతనాల కిందికి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన స్వీపర్, పంపు ఆపరేటర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రమోషన్ కల్పించాలని, పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. సమ్మె నోటీస్ అందజేసిన వారిలో పలువురు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్‌లో రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ గురువారం ప్రారంభించారు. నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్నందుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, నగర కమిషనర్‌కు డివిజన్ ప్రజల పక్షాన వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల ఆనంద్, లంక పోశం, దూడపాక భద్రయ్య, గడ్డం ఎల్లయ్య, గడ్డం రామచంద్రం, ఈర్ల ఒదన్న తదితరులున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*వేలేరు డిసెంబర్ 26 ప్రభాతవార్త.*



వేలేరు మండల కేంద్రానికి చెందిన వంగ పల్లి శంకర్ ములుగు సిఐ తండ్రి వంగపల్లి మల్లయ్య గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క రోజు వేలేరు లోని వారి స్వగృహానికి వచ్చి మృతునికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ చిత్రపటానికి పూలమాలలు సమ ర్పించి నివాళులర్పించారు అనం తరం కుటుంబ సభ్యులను పర మార్శించి భరోసాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు




# కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ

**-సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

**-శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరణ**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో సిపిఐ శత జయంతి ఉత్సవాలలో భాగంగా సిపిఐ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ నాయకులు సోమ ఎల్లన్న ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ త్యాగాల పార్టీ అని అన్నారు. స్వతంత్రం కోసం పోరాడి చాలా మంది మంది జైలు పాలయ్యారు అని అన్నారు. త్రిపుర, పశ్చిమబెంగాల్, కేరళ లాంటి రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశ చరిత్రలోనే లిఖించదగ్గ చరిత్రగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఆ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, ముద్దు మోహినిలు సారథ్యం వహించి తెలంగాణ ప్రజలను తీవ్రంగా దోపిడీ చేస్తూ, అణచివేస్తూ చిత్రహింసలకు గురి చేస్తూ హింసిస్తున్న నైజాం సర్కారును తెలంగాణ గడ్డ నుంచి తరిమి తన్నిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. తెలంగాణలో భూస్వాములకు, దేశముకులకు, జమీందారులకు వ్యతిరేకంగా దళాల నిర్మాణం చేసి ఘడిలను కూల్చి ప్రజా సైన్యం నిర్మాణం చేసింది కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటానికి తట్టుకోలేని నైజాం సర్కార్, రజాకార్ గుండాలు తెలంగాణ గడ్డ నుంచి పారిపోయారు అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ డంలో కమ్యూనిస్టుల పాత్ర అనన్యమైన త్యాగాలు ఉన్నాయి అని అన్నారు. అమరులైనటువంటి బద్దం ఎల్లారెడ్డి మాందాపూర్ గుట్టలో అమరులైనటువంటి 12 మందిలో దానికి నాయకత్వం వహించిన సింగిరెడ్డి భూపతిరెడ్డి లాంటి వీరుల చరిత్రను ప్రజలకు చెప్పడానికి సిరిసిల్ల పట్టణంలోని కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్, బాలరాజు, శంకర్, ఆనంద్, కొమురయ్య, రాజు, కమలాకర్, భాస్కర్, చంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



ఏమండలంలోని ఎనుగల్ గ్రామపంచాయతీ కారోబర్ తక్కళ్లపల్లి వెంకటేశ్వర్లురావు తల్లి తక్కలపల్లి కాంతమ్మ ప్రార్థీవ దేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. బొంపల్లి దేవేందర్‌రావు, పులి ఎల్లగౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు గుండారపు అంజన్‌రావు, మాసాని యాకుబ్, మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ ఉడుతబోయిన కృష్ణమాసాని భాస్కర్ మందరాజ్, తొర్ర వెంకన్న, మాసాని బిక్షపతి సట్ల వెంకటేష్, గందం బాలరాజు, పులి వెంకన్న, పులి రవీందర్, పులి నరేందర్, దాసరి లింగయ్య పులి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# సమస్యలు పేరుకుపోతున్న పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

**- ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్**



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3, సిహెచ్‌పిలో సమస్యలు పేరుకు పోతున్న యాజమాన్యం మాత్రం పట్టించుకోవడం లేదని, దీంతో కార్మికులు సమస్యలతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఫైర్ కోల్‌తో, గ్యాస్‌తో, దుమ్ము, దూళితో మనిషికి మనిషి కనిపించక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, కార్మికులు వాంతులు, విరోచనాలు, తదితర అనారో గ్యాల బారిన పడుతూ డ్యూటీలో చేయలేని పరిస్థి తుల్లో ఉన్న యాజ మాన్యంకు చీమకు ట్టినట్లు కూడా కావడం లేదని అన్నారు. 16వేల టన్నుల బంకర్‌లో ఫైర్ కోల్ వేడి వల్ల కాంక్రీట్ స్ట్రక్చర్ పలిగిపోతుందని, దాని వల్ల ప్రమాదం జరిగే పరిస్థితులున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సిహెచ్‌పిలో కేవలం బొగ్గు రవాణా మీదనే దృష్టి పెట్టి కార్మికుల రక్షణ, సంక్షేమం మరిచారని అన్నారు. కార్మికు సంక్షేమం గురించి ఇంత ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న యాజమాన్యం గత 25 రోజుల కింద ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ రిపేర్ అయితే ఇప్పటికీ పునరుద్ధరణ చేయలేదని అన్నారు. దీంతో కార్మికులకు తాగటానికి కనీసం శుద్ధమైన మంచినీరు కూడా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా స్పందించచిన రక్షణపై దృష్టి పెట్టి ఉత్పత్తి తీయాలని, లేకపోతే జరిగే పరిణామాలకు యాజమాన్యం పూరి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, అన్నారావు, బి.శ్యాంసన్, సాంబశివ రావు, ఎస్.శంకర్, అల్లి రమేష్ తదితరులున్నారు.

# ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త. భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ శత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శత వార్షికోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకొని గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, స్థానిక ప్రధాన చౌరస్తాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామిలు మాట్లాడారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ భారత గడ్డపై 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని వందవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంలో నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శత వార్షికోత్సవాలను పురస్కరిం చుకొని స్థానిక భాస్కర్ రావు భవన్, ప్రధాన చౌరస్తా, ఎల్‌బినగర్, లెనిన్ నగర్, కస్తూరి బాయ్ నగర్, ఫైవ్ ఇంక్లయిన్ కాలనీ, బస్టాండ్ కాలనీ, పవర్ హౌస్ కాలనీ, కొత్త కూరగాయల మార్కెట్ తోపాటు పలు డివిజన్లలో సిపిఐ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి పోశం, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ



ఓదెమ్మ, మాటేటి శంకర్, మార్కపురి సూర్య, టి.రమేష్ కుమార్, పడాల కనకరాజు, రేణిగుంట్ల ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, సిరిసిల్ల మల్లేష్, రేణుక, తిరుమల, బోడగుంట కనకయ్య, గంగారపు చంద్రయ్య, జగన్, అబ్దుల్ కరీం, ఆసాల నవీన్, రాజమ్మ, విజయ, నర్మద, సంబోదు కొమురయ్య, లింగయ్య తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో డైరెక్టర్ విస్తృత పర్యటన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సంస్థ డైరెక్టర్ ఈఅండ్‌ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఓసిపి 3 స్టోర్స్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్టోర్స్ మెటీరియల్ భద్ర పరిచే షెడ్లను పరిశీలించారు. మెటీరియల్ భద్ర పరిచేందుకు సరిపడా షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం ఓసిపి 3 సిహెచ్‌పిలో నిర్మాణంలో ఉన్న బంకర్ పనులను డైరెక్టర్ పరిశీలించారు. బొగ్గు రవాణాకు అనుగుణంగా నూతనంగా బంకర్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓసిపి 3 వ్యూపాయింట్‌లో సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, అధికారులతో మాట్లాడి బొగ్గు డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. డైరెక్టర్ వెంట జిఎం ఎక్స్‌ప్లోజివ్ బైద్య, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఎస్ఈ పవర్ సిస్టం నర్సింహులు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని నిజాయితీ గూడెం గ్రామంలో కాముని స్వరూప అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 30న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త. ఈ నెల 30న గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్‌లో రేకుర్తి కంటి దవాఖానా వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షుడు నార్ల ప్రసాద్ 9052290999, కార్యదర్శి మామిడిపల్లి శ్రీధర్ 9849427558, కోశాధికారి కోదాటి ప్రవీణ్ 9701348999 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మహిళా మోర్చ నాయకురాలు, పెద్దపల్లి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల కో ఆర్డినేటర్ సొమారపు లావణ్య ఆధ్వర్యంలో వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.రాజగోపాల్, బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ పర్వతాలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహావాది రామన్న, కాసిపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, నవీన్ గౌడ్, నరహరి, దాసరి శ్రీనివాస్, మంజూ, కుమారస్వామి, సతీష్, అన్వేష్, కెవి రావు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## 28న విలీన సభను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త. ఈ నెల 28న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ జరుగనుందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ పట్టణ నాయకులు ఎడ్ల రవి కుమార్ తెలిపారు. గోదావరిఖని గంగానగర్‌లో విలీన సభకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటాలడుతూ దేశంలోని విప్లవకారులందరూ ఏక ం కావాలని, ప్రజల పక్షాన పోరాడే రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీనం అవుతున్నాయని తెలిపారు. విప్లవ పార్టీల ఐక్యతతో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించవచ్చని అన్నారు. విలీన సభను పార్టీ శ్రేణులు, విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పని రాంకీ, మచ్చకోళ్ల బాలకృష్ణ, ఎడ్ల రాజ్‌కుమార్, ఎం.మైపాల్, వి.శ్రీనివాస్, జె.లక్ష్మణ్, శ్రీకాంత్, జగన్, గట్టయ్య తదితరులున్నారు.

## ప్రతి వ్యక్తికి జీవిత బీమా అవసరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రతి వ్యక్తికి జీవిత బీమా అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్, అన్నారు మండలం లోని పెద్ద రాతుపల్లి గ్రామానికి చెందిన కత్తుల మల్లయ్య గత 11 నెలల క్రితం రూ 30 వేల పాలసీ తీసుకున్నారు. కాగా గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని భార్య కత్తుల శ్రీలత కు రూ 5 లక్షల 37 వేల 448(5,37,444) రూపాయల శ్రీరామ్ బీమా చెక్కును గురువారంస్థానిక మాజీ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మృతిచెందితే ఆ కుటుంబం వీధిన పడకుండా లైఫ్ ఇన్సూరెన్స్ ఆ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటుందన్నారు . పాలసీ కట్టిన వారికి ప్రమాదము జరగకుండా ఉంటే కట్టిన డబ్బులకు వడ్డీ, బోనస్ కలిపి వస్తాయని వెల్లడించారు. మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా నామి నీకి రూ ఐదు లక్షల రూపాయలు బీమా అందజేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ శ్రీపతి మొగిలయ్య గౌడ్, డి ఎం ఎ వెంకట్రాజం, మేనేజర్లు బాలసాని సతీష్, బుర్ర అఖిల్, డెవలప్మెంట్ ఆఫీసర్లు బాలే శివప్రసాద్, జనగామ రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్ : కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన వద్దూరి నాగరాజు ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయిలెంకం శివరామకృష్ణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని ఓదార్చి 50 కిలోల బియ్యం అందజేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దర్శుల రాములు, బొబ్బిలి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్, మెట్టు లక్ష్మయ్య, మెట్టు లక్ష్మణ్, మెట్టు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌కు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 3 స్టోర్‌కు గురువారం వచ్చిన సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం సత్యనారాయణకు ఐఎన్ టియుసి ఓసిపి 3 స్టోర్స్ ఫిట్ సెక్రటరీ షేక్ అఫ్జల్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జాయింట్ సెక్రటరీ పోలు భాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రభుత్వంలో వేం నరేందర్ రెడ్డి కీలక పాత్ర**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సిఎం ప్రజా వ్యవహారాలు చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నగరంలోని మార్కెట్ రోడ్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కోసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తూ ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డికి భగవంతుడు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుడు దన్న సింగ్,ఎండి



తాజ్,ఎండి చాంద్,జీడి రమేష్,పెద్దిగారి తిరుపతి,మూల జైపాల్,మిరాజ్,శేహెన్ష,షబానా మహమ్మద్,మాసుం ఖాన్,ఊరడి లత, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,అశ్రఫ్,బషీర్,ఎల్లారెడ్డి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయూతనిస్తానని,వారి అభ్యున్నతే నా ప్రధాన ధ్యేయమని ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కరీంనగర్ లోని వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి పలు ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొని వారు పాల్గొని మాట్లాడారు.పట్టభద్రుల అభివృద్ధికై అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని చెప్పారు.వారి కావలసిన వనరులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పధాన పయనించేందుకు కృషి చేస్తానన్నారు.పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒ ప్రైవేట్ వేడుక మందిరంలో పట్టభధ్రులతో ముఖాముఖి నిర్వహించినట్లు తెలిపారు.సమాజంలో పట్టభద్రులను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని,నిరుద్యోగ నిర్మూలనకై ప్రత్యేక ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తానని అన్నారు.. వారికి జీవనోపాధి కల్పించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని వారు చెప్పారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఆరోగ్య భీమా వర్తించేందుకు కృషి చేస్తానని,ప్రభుత్వ ఉద్యోగాలు ఉద్యోగులకు వర్తిస్తున్న వివిధ పథకాలను వారికి కూడా అమలుపరిచేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు,పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డి మద్దతు మద్దతు ఇస్తామని,అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటించారు.

## జూనియర్ హ్యాండ్ బల్ పోటీలకు ఎంపికైనా కోరా విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఈ నెల 22 వ తేదీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సి.ఎం కప్ హ్యాండ్బాల్ పోటీలను నిర్వహించారు. అందులో బాగంగా, నగరంలోని కోరా పాఠశాల విద్యార్థులు యోగేశ్వరి, సాయి శరణ్య,శ్రీహిత,పూజిత,పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి యోగేశ్వరి,సాయిశరణ్య,శ్రీహిత,పూజిత,రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. పాఠశాల చైర్మన్ మహి పాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు మొదటి బహుమతిని సాధించిన బాలికలను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గరాజును, ప్రోత్సాహాన్ని అందించిన తల్లితండ్రులని అభినందించారు.




## రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలు

### 27 నుంచి 29 వరకు జరుగనున్న పోటీలు

### ఏర్పాట్లు పరిశీలించిన డీవైఎస్ఓ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా క్రీడా శాఖ, ఒలంపిక్ సంఘం సంయుక్త నిర్వాహణలో కరీంనగర్ లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నేటి నుంచి మూడూ రోజుల పాటు సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి జూడో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్,గురువారం తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలను కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తుండగా 33 జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్, మేనేజర్, రెఫరీలు రానున్నట్లు ఆయన తెలిపారు. సుమారుగా 594 మంది క్రీడాకారులు హాజరుకానుండగా 132 మంది కోచ్, మేనేజర్‌లు, 20 మంది రెఫరీలు రానున్నట్లు వెల్లడించారు. మొత్తంగా రాష్ట్ర పోటీలకు సుమారు 800 మంది అథ్లెట్స్ హాజరుకానున్నట్లు తెలిపారు.. ఏర్పాట్లను ఒలంపిక్, జూడో సంఘాల భాద్యులు పరిశీలించినట్లు చెప్పరు. జూడో మ్యాచ్‌లు జరిగే మ్యాట్ ఏరీనా నుంచి మొదలుకొని క్రీడాకారుల వసతి, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలను అందరి సహకారంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసినట్లు, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్రీడాపాఠశాలలో ఏర్పాట్లు చేశామన్నారు. మ్యాచ్‌లకు సంబంధించిన రెండు కోర్టులను సిద్దం చేసినట్లు తెలిపారు. బాలబాలికలకు వేరు వేరు గా వసతిని ఏర్పాటు చేశామన్నారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు డాక్టర్ కరీంనగర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభ వేడుకలు, 29న మధ్యాహ్నం క్రీడా పాఠశాలలో ముగింపు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంబ, ముగింపు వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు, హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఒలంపిక్ సంఘం సభ్యుడు సిలివేరి మహేందర్, క్రీడా పాఠశాల కోచ్‌లు, పవన్, సాయిరాం యాదవ్, శ్యామ్, సన్నీబాబు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పోటీలకు పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఈ నెల 22 వ తేదీన అకాడమిక్ హైట్స్ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సి.ఎం కప్ హ్యాండ్బాల్ పోటీలను నిర్వహించారు.అందులో నగరంలోని పారమిత పాఠశాల విద్యార్థులు సీహెచ్. భువన, జే.సమిత్ నందన్ లు పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచారు. 27,28,29,డిసెంబరు తేదీల్లో వరంగల్లోని జరిగే సి.ఎం కప్ జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదా రావు, డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు, రష్మిత , వి.యు. మ్.ప్రసాద్ ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి ఎస్ వి రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యా యుడు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, భవాని, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, మహేష్, అమరేందర్ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** డ్రింకర్ సాయి చిత్రాన్ని నిర్మాతలు అద్భుతంగా తెరకెక్కించారని, ఒక సందేశాత్మక చిత్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి.నరేందర్ రెడ్డి తెలిపారు.. గురువారం నగరంలోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సందేశాత్మక కథ అంశంతో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవరాజు శ్రీనివాస్,లహరిధర్, చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాని కాలేజ్ సతీష్, న్యాయవాది సాయిరాం, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్, బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పామ రాజు విజయ్ కుమార్, ఎర్రం శెట్టి మునిందర్,ప్రభాకర్ పాల్గొన్నారు.

## భగవతి,ఆర్విన్ ట్రీలో క్రీడా పండుగలు




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఫిట్ ఇండియా స్ఫూర్తితో,కరీంనగర్ భగత్ నగర్ లోని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఫిట్‌ఎక్స్ పో 2024 పేరుతో ఆటలపోటీల ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా ఒలంపిక్ సంఘం ముఖ్య కార్యదర్శి జనార్ధన్ రెడ్డి,యుఏఈ దేశంలో ఉపాద్యాయుడిగా పనిచేస్తూ భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలకు విద్యావిధానంపై సహకారాన్ని అందిస్తున్న ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బాగంగా ముందుగా రిలే టార్చి పరుగును ముగించి విద్యార్థుల పరేడ్ గౌరవవందనాన్ని అతిథులు స్వీకరించారు. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా వినూత్నమైన ఆలోచనలకు పదును పెట్టలన్నారు.శారీరక దారుడ్యాన్ని పెంపొందించడానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అదే ఉద్దేశంతో క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా శారీరక శ్రమ కలిగి ఉన్నప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతారని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఆటల్లో మక్కువ చూపాలని అప్పుడే ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. ప్రతి విషయాన్ని కూడా విని ఆలోచించి సాధించాలని కోరారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు వ్యాయామ నృత్యాలు, ఎరోబిక్స్, నృత్యాలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులకు వివిధ రకాలైన ప్రత్యేకమైన ఆటలను నిర్వహించారు. చిన్న పిల్లలకై మ్యాజికల్ చైర్, ఫ్రాగ్ జంప్, త్రోబాల్, ఇన్ డోర్ బౌలింగ్ తదితర వినూత్నమైన క్రీడలను నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం బిసిఎవైఎఫ్ శ్రమిస్తోంది

## జక్కని సంజయ్ కుమార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



వివిధ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బిసి విద్యార్థులకు, నిరుద్యోగులకు బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మెగా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో " పూలే జ్ఞాన కేంద్రం " పేరిట ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి విద్యార్థుల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తిగా ఈ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు, జనవరి 20వ తేదీ నుంచి కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని, ధరఖాస్తుల కోసం బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని అన్నారు. ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న పేద బిసి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ సెంటర్ ను ఏర్పాటు చేయనట్లు తెలిపారు. వివరాల కోసం 9701460698, 9852374374 లను సంప్రదించాలని కోరారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కరీం రాజు మాట్లాడుతూ... ఒక ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఇంత పెద్ద కోచింగ్ సెంటర్ ఉచితంగా ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఇదే మొదటిదని, దాని కోసం కృషి చేస్తున్న ఉద్యమ నాయకుడు జక్కని సంజయ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఇతర ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని, 500 మంది యువతి, యువకులకు మొదటి విడతగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, నాయకులు సంపత్ ముదిరాజు, బిసి రాజ్యాధికార సమితి ఉత్తర ఫ్రీ తెలంగాణ కో ఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, వేముల రమేష్, చిర్ర సంపత్ కుమార్, పేరుమండ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన..

## రాష్ట్ర దళిత నేత దొంత రమేష్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్బంగా గురువారం ఆయన స్వగృహంలో టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్, తిరుమల తిరుపతి దేవస్థాన సందానకర్త దొంత రమేష్ నరేందర్ రెడ్డిని కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల శ్రీవారి పట్టువస్త్రాలు, శాలువాలతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ సందర్బంగా దొంత రమేష్ మాట్లాడుతూ అప్పుల్లో కురుకుపోయి, తీవ్ర ఆర్థిక లోటులో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో, ఆర్థిక పరమైన శాస్త్రీయ కోణంతో నరేందర్ రెడ్డి సలహాలు, సూచనలతో రాష్ట్రం ప్రగతిఫలంతో నడుస్తుందని, రాష్ట్ర ప్రగతికి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకంలో మరింత ప్రగతి పతంలో నడుస్తాయని రమేష్ అన్నారు. ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా నలిచి, ప్రభుత్వం చేపట్టిన పనులకు నరేందర్ రెడ్డి సలహాలు, సూచనలతో ఈ పదవికి మరింత వన్నె తీసుకువచ్చారని రమేష్ అన్నారు. ఆయన జన్మదిన వేడుకల్లో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. భగవంతుల ఆశీస్సులతో నిండ నూరేళ్లు తెలంగాణ ప్రజలకు సేవ చేసే భాగ్యం, ఆ భగవంతుడు కల్పించాలని రమేష్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి వెంకటేశ్వర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్లు నిర్మించిన దాత భామండ్లపల్లి శివన్నకు అభినందలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



బస్సు సెంటర్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి బస్సు షెల్టర్లు నిర్మించిన దాత భామండ్లపల్లి శివన్నను ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపేల్లి శివాజీ అభినందించారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో తాత్కాలిక బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన భామండ్లపల్లి శివన్న తన తండ్రి భామండ్లపల్లి మహాలింగం జ్ఞాపకార్థం జమ్మికుంట మండలంలోనీ పాపయ్యపల్లి, మడిపల్లి గ్రామాలలో రెండు బస్ షెల్టర్లు ఇల్లందకుంట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఒకటి, శ్రీరాములపల్లి గ్రామంలో ఒకటి చొప్పున మొత్తం నాలుగు బస్ షెల్టర్లు నిర్మాణం చేసి గురువారం ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపెల్లి శివాజీ రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, కరీంనగర్ జిల్లా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇంగిలే రామారావుతో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ మొదట ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామిని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, వరంగల్ జిల్లా ముఖ్య సలహాదారుడు కుడ్లే మనోహర్ రావు లతో కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఆరే సంక్షేమ సంఘం నాయకులు వీరన్న, లక్ష్మయ్య, రాజు, వెంకటేశ్వర్లు, రాజు, ప్రభాకర్, సంతాజీ, సుధాకర్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద వార్త



## సిఎం కప్ హాకీ పోటీలకు ఎంపికైన హుజురాబాద్ క్రీడాకారులు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఈనెల 27 నుండి హైదరాబాద్ లోనీ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సిఎం కప్ హాకీ పోటీలకు హుజురాబాద్ పట్టణం నుండి 8 మంది హాకీ క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టు తరపున వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారుల్లో పల్లపు సాంబరాజు, మోతపోతుల వినయ్, మోతపోతుల వినీత్, మోతపోతుల విపుల్, మ్యాదరబోయిన పవన్, ఐత ఆదిత్య, సాయి మణి, పోలు రాజ్ కుమార్, సారబుడ్ల సాయి మిథున్ రెడ్డి లు ఉన్నారు. 8 మంది పార్టీ క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక పోవడం పట్ల హాకీ క్లబ్ శాశ్వత సభ్యులు తోట రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు బండ శ్రీనివాస్, అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, క్రీడాకారులు తాళ్లపల్లి శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, ఉమామహేశ్వర్, శ్రీనివాస్ లు హర్షం వ్యక్తం చేశారు.

## ఎల్ఎండి ద్వారా సాగు నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



రబీ సీజన్ కు గాను ఎల్ఎండి ద్వారా సాగునీరు వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... యాసంగి సీజన్ కు గాను వరి రైతులు నాట్ల కోసం ఆత్రుతగా లోయర్ మానేరు డ్యాం ద్వారా నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారనీ అన్నారు. రెండు రోజుల్లో నీరు విడుదల చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎగువ ఆయకట్టుకు ఎస్సారెస్పీ ద్వారా నీరు విడుదల చేస్తున్నప్పటికీ దిగువ మానేరు రైతాంగానికి తీవ్ర నిరాశ ఎదురయిందనీ అన్నారు. వెంటనే సాగునీరు విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాములు, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే సిపిఐ లక్ష్యం

గరిడేపల్లి,డిసెంబర్ 26, ప్రభాతవార్త :

దోపిడీ, అణిచివేత,ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం నిర్మించడమే సిపిఐ లక్ష్యమని ఆ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా గరిడేపల్లి మండలం లోని పలు గ్రామాలలో గురువారం సిపిఐ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, అధికారం కోసం, ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే నాయకత్వం రావాలన్నారు. అధికారం లేకున్నా సిపిఐ పార్టీ వంద వసంతాలను పూర్తి చేసుకోవటం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి నేడు వందవ సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్బంగా ఈ నెల 30న నల్గొండ ఎన్ జి కళాశాల మైదానం లో జరిగే వంద సంవత్సరాల కమ్యూనిస్టు సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ గోవిందు, అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, దైద ఏసుపాదం, మాతంగి ప్రకాశం, మెండే లింగరాజు,ఈదా సైదులు, పీరయ్య, నందిపాటి కన౼య్య, ముండ్ల కోట య్య,ఎ౼ంకన౼న,ఆకుల శ్రీను, చింతల వీర బాబు, కొత్త అంజిరెడ్డి తది తరులు పాల్గొన్నారు

# రెండవ విప్లవ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

**-సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసి పిలుపు**

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



డిసెబర్ 28న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు న్యూడెమాక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ప్రజలను, ప్రజాస్వామిక వాదులను సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం అందుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. దేశంలో పరిపాలన సాగిస్తున్నటువంటి పాలకవర్గ ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని ప్రధానంగా గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న దోపిడి విధానాలపై పోరాటాలు చేస్తున్న విప్లవ పార్టీలపై కక్షపెంచుకొని ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కి వేయడం కోసం అనేక తప్పుడు కుట్రల కేసులను పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూన్న స్థితి ఉందని అందుకు నిదర్శనమే మొన్న పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రిగా ఉన్నటువంటి అమిత్‌షా భారత రాజ్యాంగంపై ప్రయాణం చేసి ఆ రాజ్యాంగాన్ని కాపాడుతానని ప్రజలకు కావాల్సిన హక్కులను కాల రాయకుండా ప్రజల మౌలిక దైనందిన సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి మొన్న పార్లమెంట్ సాక్షిగా అదే భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి దళజత అనగారిన వర్గాల ప్రజలకు పీడితులకు దిక్సూచిగా ఉన్నటువంటి డా. బిఆర్. అంబేద్కర్‌ను అవమానపరిచే రీతిలో మాట్లాడడం భారత సమాజాన్ని అవమానా పర్చడమే అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ ఆగ్రో ఏజెన్సీస్ షాపులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త



నూతన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్, ఆగ్రో ఏజెన్సీస్ షాపులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ప్రారంభించారు. పట్టణంలోని అంగడి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య ఎంటర్ ప్రైజెస్ షాపును నర్సంపేట, నెక్కొండ రోడ్డు పురుగు మందుల ఆగ్రో ఏజెన్సీస్ నూతన షాపులను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క సిపిఐ

**-పంజాల రమేష్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

*నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త*




దేశంలో ప్రజా ఉద్యమాలకు వేగుచుక్క సిపిఐ పార్టీ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో మాధన్నపేట రోడ్డులో శతజయంతి ఉత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో మొదటగా సంపూర్ణ స్వరాజ్యం కోసం నినాదించిన భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 ఎంఎస్ రాయ్ దంపతులు మరికొద్ది మంది కలిసి కాన్పూర్ ఉత్తరప్రదేశ్‌లో నిర్మాణం చేశారన్నారు. పార్టీ ఏర్పడగానే బ్రిటీష్ ప్రభుత్వం నిషేదం విధించి నాయకులను జైలులో నిర్బంధించారు. జాతీయోద్యమంలో కాంగ్రెస్‌తో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిందన్నారు. పార్టీ దేశంలో అంటరానితనం వివక్షతను ఎదుర్కొంటూనే భూములు, పరిశ్రమలు జాతీయం చేయాలని సామాజిక ఆర్థిక రాజాకీయ సమానత్వంతో కూడిన సోషలిజం లక్ష్యాలుగా ప్రకటించుకొన్నదన్నారు. కాంగ్రేసేతర ప్రభుత్వం సిపిఐ తొలి ముఖ్యమంత్రిగా కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మునీశ్వర్, పాలక కవిత, అంతా యాకుబ్, చింతకింది కుమార్వామి, ఇల్లందుల సాంబయ్య, కంబాల వెంకన్న, సోములు గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, మమత, గుంటని ఉపేంద్ర, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వందించిన నర్సంపేట ఎమ్మెల్యే

*దుగ్గొండి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మండలం లోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సౌడారపు రమ రామ్మూర్తి దంపతుల కుమారుడు అనిల్- రజిని వివాహానికి గిర్నిబావిలో గల కనిష్కఫంక్షన్‌హాల్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి నాయకులు రొట్టె రమేష్, బొనగోని యాగయ్య, సౌడారపు బాలయ్య, కొలిపాక భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు. దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన చల్ల కొమురమ్మ పైడయ్య యాదవ్ దంపతుల కూతురు శైజల నరేష్‌ల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హింగోళి రాజేశ్వరరావు, రామారావు, వెంకటేశ్వర్లు, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మనుస్మృతి రాజ్యాంగం తీసుకురావడమే బిజెపి రహస్య ఎజెండా

*నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మనుస్మృతి రాజ్యాంగం తీసుకురావడానికి బిజెపి తన రహస్య ఎజెండాను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు బస్టాండ్ ఆవరణంలో మనుస్మృతి ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్ళీ తిరిగి మధ్య యుగాల కాలం నాటి మనుస్మృతి రాజ్యాంగంలోని సామ్యవాద లౌకిక, ఫెడరల్ సూత్రాలను తొలగించే కుట్రలో భాగంగానే బిజెపి పాలన చేస్తుందన్నారు. అందులో భాగంగానే అమిత్‌షా రాజ్య సభ సాక్షిగా రాజ్యంగం ద్వారా ఎన్నికై, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ గురించి హేళనగా మాట్లాడటంతో బిజెపి రహస్య ఎజెండా యొక్క నిజస్వరూపం బట్టబయలైందన్నారు. మోడీ వెంటనే అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి తొలగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నటుట్ల అగ్రవర్గాలకు 10 ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేస్నుట్లు హిందూ మతంలోని బీసీలకు కుల జన గణన బీసీ జనాబా నిష్పతి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల వేణు, కోల లింగయ్య, భూస కుమారస్వామి, బాషబోయిన సమ్మయ్య, పెద్దబోయిన రాజయ్య, కామగోని రమేష్, సాంగం, కడియాల క్రాంతి, గుండెబోయిన రాజయ్య, బిట్ల సారంగం, కామగాని రమేష్‌లు పాల్గొన్నారు.

## రబి పంటకు గోదావరి జలాలు

*ఖానాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



పాఖాల సరస్సు రబి తైబందిలో భాగంగా పూర్తి సాగు నిర్వహించడంతో ఆయకట్టు పూర్తి సామార్ధ్యానికి సరిపడా నీటి కోసం గురువారం గోదావరి జలాలను పాఖాల చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, ఎమ్‌సి వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి పంటకు పూర్తి ఆయకట్టు వరకు సాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరెడ్డి పాఖాల సరస్సుకు గోదావరి జలాలను విడుదల చేయించారన్నారు. రైతులందరు నీటిని పొదుపుగా వాడుకొని నీటి వృదాను అరికట్టాలని అన్నారు. ఐబి డీఈ రమేష్, ఏఈ రమేష్, మండల నాయకులు సాగర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన పూర్ణహుతి మహాన్నదాన ప్రసాద వితరణ

నర్సంపేట, డిసెంబర్ 26, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 24వ మండల పూజా మహోత్సవం సందర్భంలో 42వ మహాఅన్నదాన ప్రసాద వితరణ పురస్కరించుకొని ఆలయ అర్చకులు దేవీశ్‌మిశ్రా బృందం పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం మహాన్నదాన ప్రసాద వితరణ చేయగా దాతలుగా డా. అంద్రు వనజ, డా.రాజేంద్రప్రసాద్, దేవిష్ అర్చకులు, సతీష్‌తివారి, శివంకిత్, అర్చకులు శింగిరికొండ రజినీ మాధవశంకర్‌గుప్తా దంపతుల కూతురు సహన జన్మదిన వేడుక, వెంకటి అరుణ తిరుపతిరెడ్డి, డా.మట్ట భరత్‌రెడ్డి, డా.పి.భారతిగోపాల్, కుందారపు జానకి, కీర్తిశేషులు సత్యనారాయణ కుమారుడు మణికుమార్ సింధు దంపతుల వివాహ సందర్భంగా దొరగాని లీల యాకయ్య వేములపల్లి జయశ్రీ సుబ్బారావు గీతాంజలి డిజీ స్కూల్ శివానీ స్కూల్, విద్యాసంస్థ చైర్మన్ మాంటిసోరి విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర ఊర్మిల జగనోమ్మన్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట డివిజన్ రూస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

మండలం లోని రుద్రగూడెం గ్రామానికి చెందిన వక్కల రమేష్- శివల తండ్రి వక్కల రామన్న అనారోగ్యంతో మరణించగా రామన్న దశ- దిన కర్మ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బచ్చన్నపేట, డిసెంబరు26 ప్రభాతవార్త :

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1986-87 జిల్లా పరిషత్ పాఠశాల కొన్నే బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం రేణుకాఎల్లమ్మ దేవాలయం భువనగిరి దగ్గర నిర్వహించారు. 37సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అందరూ ఒక్కచోట చేరి వారి గతస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బాల్‌రెడ్డి , మల్లారెడ్డి, నారాయణ, నరసింహారెడ్డి, భిక్షపతి, రమేష్, అశోక్, అయోధ్య, రవీందర్, రమణ, సరస్వతి, ఉమ, దేవేంద్ర, లక్ష్మీ, కేశమ్మ, ధర్మజ్జ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

దేవరుప్పుల, డిసెంబరు 26 ప్రభాతవార్త :

ధర్మాపురం లక్ష్మణ్‌తండాకు చెందిన హార్వెస్టార్ ట్రాక్టర్ డ్రైవర్ బానోతు రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌పై నుండి పడి మృతిచెందాడు. గురువారం హార్వేష్టర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.26వేలు ఆర్థిక సహాయాన్ని బానోతురాజు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్టర్ యూనియన్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షుడు రమేష్, యాకన్న, అఖిల్, రవి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వీరన్న, ట్రాక్టర్ ఒనర్స్ వీరు నాయక్, రవి, జేహిందర్, మహేష్, వెంకన్న, ప్రశాంత్ కుమార్, రవీందర్, పర్సు, శాంక్రు, నరేష్, విరేష్, అనిల్, రమేష్, రవి, మల్యా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప 10వ వార్షికోత్సవ శోభాయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలో ని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో మూడు రోజుల పాటుగా త్రయాహ్నిక దీక్షతో 10 వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ,ఆలయ ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ పోలోజు చరణ చార్యులు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రాతఃకాలమున గణపతి పూజ హోమం,గోపూజ అనంతరం ధ్వజారోహణ అగ్ని ప్రతిష్ఠ కార్య క్రమాలు పంబారట్టు ఉత్సవం నిర్వహించారు అనంతరం పవిత్ర పుణ్య క్షేత్రం కోటిలింగాలలో అయ్యప్పస్వామి కి పంబారట్టు, నది స్నానం ఆచరించి పట్టణంలోని అన్ని దేవాలయాల్లో పట్టణ పురవీధుల గుండా శోభా యాత్ర నిర్వహించారు అయ్యప్ప స్వాముల పెటతుళ్ళులు, భక్తులు, మహిళల నృత్యాలు, చిన్నారుల ఆటపాటలతో పట్టణమంతా శోభయా మానంగా



యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్య నారాయణ, కోశాధికారి దండె సత్యానందం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మరియు కత్తి రమేష్, నలుమాచు రామకృష్ణ ,బత్తిని ప్రశాంత్, పోతు రాజు, బండారి విరమల్లు, ఐట్ల మల్లేశం, స్వాములు పాల్గొన్నారు.




## గుమ్లాపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థను ప్రారంభించారు ఈ మేరకు సంస్థచైర్మన్ రూపిరెడ్డి స్కైలాబ్ సత్యనారాయణ రెడ్డి దీనిని ప్రారంభించి మాట్లాడారు సభ్యుల సహకారంతో పాలకవర్గ సభ్యుల సహకారంతో సంస్థను రైతుల వ్యవసాయ విత్తనాలు రైతుల కొరకై అమ్మడం జరుగుతుందని తెలిపారుగ్రామ సభ్యులు రైతులు సంస్థ వద్ద కొనుగోలు చేసి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప కరుణాకర్ కోలా పూరి హనుమయ్య రఘుపతి రెడ్డి లింగాల గంగారాణి బిసా వేణిరాజశేఖర్ మండల రఘు మండల లక్ష్మయ్య ఒంటెల గంగారెడ్డి వెల్మ శ్రీనివాస్ రెడ్డి ఆకుల సతీష్ అప్పిడి లక్ష్మారెడ్డి రూపురెడ్డి సత్యనారాయణరెడ్డి రామడుగు శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూర్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చొప్పదండి తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ అధ్యక్షతన 1987వ సంవత్సరం ఎస్ ఎస్ సి తన సహచర విధ్యార్థిని విద్యార్థుల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు దాదాపు 37 సంవత్సరాల తర్వాత ఈ ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగావుంది అని అన్నారు ఇన్ని సంవత్సరాల గడిచిన కాలంలో జీవిత ప్రయాణంలో ఎందరో స్నేహితులను సంపాదించు కున్నాగాని మన చిన్ననాటి స్నేహాన్ని గుర్తుపెట్టుకొని ఆనాటి ఆటపాటలు, జరిగిన సంగతులను గుర్తు చేసుకుంటూ మన తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ పాఠశాల లో చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించు కోవడం చాలా గర్వంగానువుంది, అని అన్నారు ఆనాడు



గురువులు నేర్పిన పాఠాలు మన జీవితంలో మనం ఎంతో ఎత్తుకు ఎదగడానికి దోహద పడుతున్నాయని తెలిపారు ఇంతటి వాళ్ళము అయ్యామంటే దానికి కారణం మన గురువులేనని అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ మన గరువుల ఆశీర్వాదం మనం మరింత ఎదగడాని కావాలని కోరారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ రూరల్ మండల్ ఎం ఇ ఓ రవీందర్, హెడ్మాస్టర్ తిరుపతి రావు ఆనాటి గురువులు విశ్రాంత ఉద్యోగులు ఆనందరాములు తెలుగు పండితులు, శ్రీదర్ రావు మ్యాథ్స్ టీచర్ అహల్య ఆర్ట్ క్రాఫ్ట్ , వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వనాథం, సంజీవ రెడ్డి, రాజేశ్వర రావు, పూర్వవిద్యర్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



**చిట్యాల, నల్లగొండ: డిసెంబర్ 26, ప్రభాతవార్త** నిరుద్యోగుల ఉద్యోగ నియమాకాల ధరఖాస్తు ఫారాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట రమేష్, వడ్డగాని మహేష్ డిమాండ్ చేశారు. చిట్యాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యం లో ఉద్యోగ నియామక ఫారాలపై జిఎస్టి పన్నును వెంటనే ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిరుద్యోగులపై పన్ను భారం వేయటం తగదన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలను ఇవ్వకుండా ఉద్యోగ ధరఖాస్తు ఫారాలపై జీఎస్టీ పన్ను భారాన్ని మోయటాన్ని ఉపసంహ రించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్. నాయకులు ఆవిశెట్టి కిరణ్, జిట్ట సురేష్, జోగు గణేష్ పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు రాగంపేట విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



మండలపరిధిలోని రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక సీఎం కప్ రాష్ట్రస్థాయి అట్యపాట్య పోటీలకు ఎంపిక య్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు.ఈ సీఎం కప్ రాష్ట్రస్థాయి అట్యపాట్య చాంపియన్ షిప్ రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27 నుండి 29 వరకు జరుగుతాయని వారు తెలిపారు.ఈ ఎంపిక పట్ల రిత్వికను పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి. శ్రీనివాస రావుచొప్పదండి మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## అంజన్న ఆలయం కు వీల్ చైర్లు అందించిన లయన్స్ క్లబ్


మల్యాల, ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కు వచ్చే దివ్యాంగులకు దర్శనానికి ఇబ్బందులు కలగ కుండా గురువారం కరీంనగర్ లయన్స్ క్లబ్ కు చెందిన గూడ హర్షిత్ రెడ్డి 6 వీల్ చైర్ లను ఆలయ అధికారులకు అప్పగించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధి కారులు ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు, కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముక్క శరత్ కృష్ణ, క్లబ్ మాజీ గవర్నర్ సురేష్, కార్యదర్శి శివకాంత్, రాంబాబు, రాజేందర్ ,వేణు, లయన్ చక్రపాణి పాల్గొన్నారు

## ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) ఏజెంట్ బొడిగె లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 ఆంగ్ల నూతన సంవత్సరం క్యాలెండర్ ను గురువారం స్థానిక సుశ్రుత గ్రామీణ వైద్యులు గంగాపురం సత్యనారాయణ, చిట్టిపోలు రాజశేఖర్, బంగారు రుద్రముఖాచారి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీలు, యువజన, కుల సంఘాల నాయకులు, ఖాతాదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బెర్ల లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి గురువారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు వారు హాజరై లింగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యుడు ఏనుగు పద్మారెడ్డి, శ్రీఆంజనేయ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, చింతకింది వెంకటేష్, గోలి నరేష్, దొండ యాదయ్య, అరూరి పాండు, గోలి ఆంజనేయులు, వట్టిపెల్లి మల్లేష్, బైకాని మహేష్, గుర్రం ఆంజనేయులు, మిరియాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు గంగాధర విద్యార్థులు

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఏ. కోటేష్, ఎస్. ప్రణయ్ లు సీఎం కప్ రాష్ట్రస్థాయి ఆట్య పాట్య పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిసికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ తెలిపారు. ఈ సీఎం కప్ రాష్ట్రస్థాయి అట్యపాట్య చాంపియన్ షిప్ రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 27 నుండి 29 వరకు జరుగుతాయని వారు తెలిపారు. ఈ ఎంపిక పట్ల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జి. అనిత కుమారి,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మతపరమైన దాడులు జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- మాంసాహార భోజనాలను పంపిణీ చేసి పవిత్రను దెబ్బ తీయాలని కుట్ర
- అసలైన బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు

వేములవాడ, ప్రభాతవార్త.




లక్షలాది మంది హిందువుల ఇలవేల్పైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మీద అనేక రకాలైన మతపరమైన దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు మండిపడ్డారు. గురువారం వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అనేక సంఘటనల నేపథ్యంలో అనేక అను మానాలు వస్తున్నాయని తెలిపారు. మొన్నటికి మొన్న రాజన్న కోడెలను గోవధశాలకు అమ్ముకున్నారని, దీనిపై గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదు అయ్యిందని, అయినప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రాజన్న ఆలయ సందర్శన నేపథ్యంలో సిఎం భోజన ఖరీదు ఏకంగా 32వేలు అని చెప్పి కథనాలు వచ్చాయని, దీనిపై తమకు ఏం సంబంధం లేదని దేవాదాయ శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా దాట వేశారని తెలిపారు. దీనిపై చిత్తశుద్ధి ఉంటే సిసి ఫుటేజీలను విడుదల చేయాలని అన్నారు. ఇది ఇలా ఉంటే బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొంత మంది అన్యమత ప్రచారం చేస్తూ దేవాలయ ప్రాంగణంలో మాంసాహార భోజనాలను పంపిణీ చేసి దేవాలయ పవిత్రను దెబ్బతీసే ప్రయత్నం చేశారని, దీనిపై కనీసం దేవాలయ అధికారులు స్పందించకపోవడం, అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కూడా నిర్లక్ష్యం వహించడం చూస్తే పూర్తిగా దేవాలయం మీద అనేక రకాల మతపరమైన దాడులు జరుగుతున్నట్లు తాము భావిస్తున్నామని, దీనిపై పోలీస్ స్టేషన్ సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. వెంటనే ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి అసలైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న కనీసం స్పందించకుండా వ్యవహరిస్తున్న ఇఓను వెంటనే విధుల నుంచి తొలగించి, కలెక్టర్ స్థాయి అధికారిని ఈఓగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వాసం మల్లేశం, రేగుల రాజ్‌కుమార్, నామాల శేఖర్, బిళ్ల కృష్ణ, నేరెళ్ల సాయి, మానిండ్ల లక్ష్మీరాజం, రేగుల శ్రీకాంత్, మెయిలారం శ్రీనివాస్, చిలువేరి బాబు, కొరేపు నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, కొరెపు వెంకటేష్ తదితరులున్నారు.

## వేములవాడ వార్త



## సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం

-వేములవాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సిపిఐ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:




సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేములవాడ పట్టణంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా కడారి రాములు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశానికి,ప్రజాస్వామ్యానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు గుర్తించి ఆనాటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సీపీఐ ఆవిర్భావం,హస్రత్ మోహాని, చెట్టియార్ ల ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని అన్నారు ఆనాటి నుండి నేటి వరకు భూమికోసం, భుక్తికోసం,విముక్తి కోసం,సంస్థానాల విలీనంకోసం,స్వతంత్రోద్యమం కోసం వేలాది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించి బడుగు బలహీన వర్గాల వారి హక్కులను కాపాడారని అన్నారు. వేములవాడ ప్రాంతంలో కూడా ప్రజల సమస్యలపై ఎన్నో పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు ఈ కార్యక్రమంలో అజ్జ వేణు, కె.వి.అనసూర్య,దుండ్రపెల్లి రవీందర్,యెల్ల దేవరాజ్,శ్రీరాముల నర్సయ్య,పందుల మల్లేశం,గాజుల వజ్రవ్వ,కోరేపు క్రాంతి తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలంలోని బావుసాయి పేట, నిమ్మపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నిమ్మపల్లిలో జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులకు ఆయన నూతన వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం బావుసాయిపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి చాయ్ తాగి పలు విషయాలపై చర్చించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీం పాషా, వాలియా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పెంతాల శ్రీనివాస్, నాయకులు మానక సత్యం, సదానందం, రాజు నాయక్ తదితరులున్నారు.

## రేపు బిసి సాధికారిత సంఘం ప్రారంభం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడలో ఉత్తర తెలంగాణ జిల్లాల బిసి సాధికారిత సంఘం కార్యాలయం రేపు ప్రారంభం అవుతుందని రాష్ట్ర బిసి సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణ జిల్లాల బిసి సాధికారిత సంఘం కార్యాలయం రేపు ఉదయం 10 గంటలకు మొదటి బై పాస్ రోడ్డులోని మున్నూరు కాపు సత్రం కు ఎదురుగా ప్రారంభించడం జరుగునని, ఈ కార్యాలయ ప్రారంభానికి ఉత్తర తెలంగాణ జిల్లాలలోని బిసి కుల బాంధవులు హాజరై, కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండ దేవయ్యతో పాటుగా రాష్ట్ర, జిల్లా బిసి సాధికారిత సంఘాల నేతలు పొలాస నరేందర్, తుపుకారీ సత్తయ్య, ఇళ్లందుల వెంకటేష్, బిసి యువజన సంక్షేమ సంఘం నేతలు అమరగొండ అజయ్, దండు వినోద్, మంతా సందీప్, వంగ వంశీ కృష్ణ, చింతకుంట రాజేష్ తదితర బిసి సంఘాల నేతలు కోరారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బిసి కుల బాంధవులకు చాలా అందుబాటులో ఉంటుందని, కార్యక్రమాల నిర్వహణకు అనుకూలంగా, సౌలభ్యంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## మాంసాహార పంపిణీపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

- అర్చకులచే రాజన్న ఆలయ సంప్రోక్షణ
- ఏఈవో శ్రావణ్ కుమార్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో మాంసాహారం పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఏఈవో శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... మాంసాహార పంపిణీ విషయం తమ దృష్టికి రావడంతో వెంటనే ఆలయ సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ, పలువురి పుట్టిన రోజులను పురస్కరించుకుని బయటి వ్యక్తులు ఇతర ప్రదేశాలలో పంపిణీ చేసిన ఆహార పదార్థాలను యాచకులు, పేదలు ఆలయ పరిసరాల్లోకి తీసుకువచ్చినట్లు గుర్తించడం జరిగిందన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయాన్ని శుద్ధి చేయించి, అర్చకులచే సంప్రోక్షణ చేయించినట్లు వెల్లడించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీ చేసిన ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వారిపై అదేవిధంగా నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు వాహనాల తనిఖీలో ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఉదయం ఆలయ అర్చకులే పుణ్యాఃవచనం కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం ఆలయ పరిసరాల్లో సంప్రోక్షణ చేశారు. బుధవారం సాయంత్రం వేళ రాజన్న ఆలయయ గుడి చెరువు వైపు పరిసరాల్లో, ఆలయ పశ్చిమ వైపున హిందూ మతానికి చెందిన భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లేలా జరిగిన పలు పరిణామాల దృష్ట్యా బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు ఆలయ ఈవో తెలిపారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి,డిసెంబర్26, ప్రభాతవార్త:

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ ఉపాధి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జాబ్ మేళా నిర్వాకులు శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, సమన్వయంతో నిరుద్యోగ యువతీ, యువకులకు గురువారం జాబ్ మేళా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కోఆర్డినేటర్ శ్రీలత, శ్యామల, మంజుల, గంగాధర్, మధు, సతీష్, సుధాకర్, గంగాధర్, ముకేష్, శ్రీనివాస్, సాయికృష్ణ, శివ, గంగమల్లు, చరణ్, శంకర్, నరేష్, ప్రశాంత్, వంశీ, సాగర్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో నేడు మహా పుష్పాభిషేకం

**- అంగరంగ వైభవంగా నిర్వహించటానికి ఏర్పాట్లు పూర్తి**

**- 15క్వింటాళ్ల వివిధ రకాల పుష్పాలతో అభిషేకం**

మంథని - ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తుల సమక్షంలో నేడు శుక్రవారం అంగరంగ వైభవంగా మహా పుష్పాభిషేకం నిర్వహించనున్నారు. అయ్యప్ప స్వామి మండల పూజ సందర్భంగా స్వామివారికి వివిధ రకాల పుష్పాలతో మహా పుష్పయాగం నిర్వహించనున్నారు. మండల పూజ సందర ్భంగా ఉదయం 6.20 గంటలకు దీపారాధన, గురువందనం,గణపతిపూజ, పుణ్యా వాచనం, పంచగవ్యమేళన, రుత్విక్ వరణం, మండల కళశస్థాపన అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిపుంగా గోదావరినదికి తీసుకెళ్లి విశిష్ట అభిషేకంతో పాటు స్వామివారికి చక్రస్థానం నిర్వహించి భకి ్త శ్రద్దలతో భక్తులు పట్టణంలో శోభాయాత్ర నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 8.30గంటల నుండి శ్రీ అయ్యప్ప స్వామికి మహాపుష్పాభిషేకం నిర్వహించ బడి 12.30గంటలకు హారతి తీర్ధ ప్రసాద వితరణ ఉంటుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అయ్యప్పస్వాములతో పాటు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయం కమిటీ సభ్యులు కోరారు.

### 15క్వింటాళ్ల పుష్పాలతో అయ్యప్ప స్వామి మహాపుష్పాబిషేకం

**- అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్**



మంథని పట్టణం లోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తుల సహాకారంతో తొలిసారిగా మహాపు ష్పయాగాన్ని నిర్వహిస్తు న్నామని అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. పుష్పాభిషేకానికి వివిధ ప్రాంతాల నుండి వివిద రకాల పుష్పాలను 15క్వింటాళ్ళ వరకు తీసుకరావటం జరిగిం దన్నారు. మండల పూజ సందర్భంగా స్వామివారికి గోదావరినదిలో చక్ర స్నానం నిర్వహించిన అనంతరం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి స్వామివారికి పుష్పాభిషేక కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. ఈ పుష్పాభిషేక నిర్వాహణ వేదపండితులు ఒజ్జల గణేష్ అవధాని, మార్పా క ప్రశాంత్ శర్మతో ఆలయ అర్చకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. మంథని అయ్యప్పస్వామి దేవాల యంలో తొలిసారిగా నిర్వహించే మహాపు ష్పయాగాన్ని తిలకించటానికి మంథని ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పార్థులు కావాలని అదేవిధంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ పుష్పయాగ కార్యక్రమాని ౖ విజయవంతం చేయటానికి దేవాలయం కమిటి సభ్యులతో పాటు అయ్యప్ప భక్తులు పూర్తిస్థాయిలో సహాయ సహాకారాలు అందిం చారని ఆయన అన్నారు.

# మంథని వార్త

## మంథనిలో మళ్లీ పెరిగిన కోతుల బెడద

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో గత కొద్దినెలలుగా కోతుల బెడద లేకుండా పోగా ఇటీవలి కాలంలో మళ్లీ కోతుల బెడద మొదలైంది. రోడ్లపైన యదేచ్ఛగా కోతులు దండు తిరుగుతూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎటుచూసిన కోతుల గుంపు దర్శనమిస్తున్నాయి. మళ్లీ పండ్లదుకాణాలపైన, ఇండ్లలోకి చొరబడి నానాభీభత్సం చేస్తున్నాయి. ఇంటిపైన ఉన్న రేకులను, పెంకులను తొలగిస్తున్నాయి. కోతుల భీభత్సంతో రోడ్డపైన వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. దీనిపైన మున్సిపల్ అధికారులు మళ్లీ దృష్టిసారించాలని మంథని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బీసీవిద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరణ

**- పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 26 ప్రభాతవార్త :



జనవరి 8వ తేది రోజున రవీంద్రభారతిలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చేయాలని కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ అరగంటి నాగరాజు పిలుపునిచ్చారు. బిసి విద్యార్థుల సమరశంఖారావం పోస్టర్‌ను కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్ అరగంటి నాగరాజు ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు ఉన్న రాణి రుద్రమదేవి విగ్రహంముందు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జనవరి 8వ తేది రోజున రవీంద్రభారతిలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల త్యాగాలు బలిదానాలు పోరాటాలు లేనిదే తెలంగాణరాష్ట్రం లేదని, కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఏవర్గానికి జరగని అన్యాయం విద్యార్థులకే జరుగుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివస్తే విద్యార్థులకు అండగా నిలబడతామని, బీసీ విద్యార్థులకు పదివేల ర్యాంకు నిబంధనలు ఎత్తివేస్తావన్న మాట ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామన్నారు కానీ సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. గురుకులహాస్టల్ లకు పోస్టుమెట్రిక్ ప్రీ మెట్రిక్ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థులు రాములు, అశోక్, భద్రయ్య, నాగరాజు, బండి నాగరాజు, సతీష్, కచ్రు, రాజశేఖర్, మధు, ప్రతాప్, అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళ లో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు

గణపురం డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. మొదట గణపతి నందీశ్వరునికి అనంతరం భవాని మాతకు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పాలకుడిలా కాకుండా సేవకుడిలా అభివృద్ధి చేస్తున్నా

**-పదేళ్లు కనీసం వసతులు కల్పించని నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటు**

**-అధికారం పోగానే ఇంట్లో పడుకుని సామజిక మధ్యమాల్లో ప్రశ్నించడం వలన జరిగేది ఏమి లేదు**

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



డిసెంబర్ 26, ప్రభాతవార్త బాలసముద్రం

:అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని సమయానూసారంగా ప్రతి కాలనీ అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. గురువారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, కొబ్బరికాయ శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ లో గెలిచిన మీడియా మిత్రులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకష్ రెడ్డి, మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - 2024 బహుమతులు ప్రదానోత్సం చేసారు. పదేళ్లలో తీళిళీ, బీజేపీ పార్టీ నాయకులు చేసింది ఏమి లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కనపడుతుందని, పదేళ్లలో అభివృద్ధి చేయకుండా రాజకీయ పబ్బం గడిపి ఇప్పుడు అభివృద్ధి పట్ల మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి అమలు చేస్తూ, అప్పుల ఉబీలో ఉన్న రాష్ట్రాన్ని మెరుగు పడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

**- నివాళి అర్పించిన కాంగ్రెస్ మండల నాయకులు**

ముత్తారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఐఎన్‌టియుసి సభ్యుడు, సింగరేణి రిటైర్డు కార్మికుడు దుండె రాజేశం (60) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. దుండె రాజేశం మృతదేహాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం సందర్శించి, పూలమాలలు నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన దుండె రాజేశం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సన్నవడ్లకు బోనస్ చెల్లించలేదని రైతుల ఆందోళన

పర్వతగిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని జమాల్‌పురం, రోల్లకల్ రైతులు కాంటాలు నిర్వహించి 30 రోజులు గడుస్తున్నా ఇప్పటికి వరకు సన్నవడ్లకు బోసన్ పడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు గోపాల్‌రావు, పిడుగు ఎల్లయ్య, పిడుగు ఉప్పలయ్య, బండి మల్లయ్య, పిడుగు సాంబయ్య, బైరబోయిన సంపత్, బైరబోయిన సదయ్య, సింగం బాబు, జిల్లా వెంకన్న, పిడుగు సారయ్య, బోయిన రవి, దుడ్డు శ్రీనివాస్, బోయిన రంజిత్ తదితరులు ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు చెప్పినప్పటికి దురుసుగా ప్రవరిస్తూ, పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఆఫీసర్లు తమకు బోనస్ డబ్బులు పడే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

# కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్లు, తిను బండారాలు

**- కిరాణా షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ లేవి -సామాజిక మాధ్యమాల్లో కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్స్ హల్ చల్**

ఎండపల్లి, ప్రభాతవార్త:




మండల వ్యాప్తంగా కాలం చెల్లిన బిస్కట్ల కథ సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తుంది. వినియోగదారులు, కాలనిలో ఉండే కిరాణా షాపు లో నుండి మొదలు కొని మార్ట్ లు, సూపర్ మార్కెట్లకు వెళ్లి ప్యాకింగ్ తేదీ ,ముగింపు తేదీ చూసుకోకుండానే వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేయడం హడా విడి జీవితంలో అలవాటుగా మారింది. కిరాణా షాపు ల్లో, అన్ని రకాల జనరల్ సామాగ్రి అప్పుడే తయారైన వస్తువులు దొరుకుతాయని భావిస్తారు. కానీ ఎండపల్లి మండలం లోని గుల్లకోట లో కాలం చెల్లిన బిస్కట్ల ప్యాకెట్ల వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తుంది. స్థానికుల సమాచారం ప్రకారం ఇటీవల ఓ వ్యక్తి పుట్టిన రోజు వేడుకలకు, దగ్గరి బంధు మిత్రులు హాజరై పుట్టిన రోజు కానుకగా ఓ ప్రముఖ కంపెనీ కి చెందిన బిస్కట్ ప్యాకెట్ లు కొనుగోలు చేసి ఇచ్చారు. ఆ మరునాడు ఉదయాన్నే వాటిని తెరిచి చూడగా కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్ లు గా తేలింది. కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్లు, తిను బండారాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు ఆరోపి స్తున్నారు. కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్లు, తిను బండారాలు తిన్నవారికి ఫుడ్ పాయిజన్ అయ్యి వాంతులు విరోచనాలు అయ్యే అవకాశాలు ఉన్నాయనీ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. వినియోగదారులు ఏ షాప్ లో కొనుగోలు చేసినప్పటికీ వాటిపై ముద్రించిన, ప్రారంభ, ముగింపు తేదీ తప్పనిసరిగా చూసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు కాలం చెల్లిన వస్తువులనుఅమ్ము తున్న షాప్‌లపై, అలాగే కేవలం బిస్కట్ ప్యాకెట్ లె కాలం చెల్లినవా లేక ఇంకా ఏమైనా ఇతరత్రా వస్తువులు కూడా కాలం చెల్లినవా అని అధికారు లు తనిఖీలు నిర్వహించి, నిఘా ఉంచి, వాటిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యాదవుల చైతన్యానికి కృషి చేయాలి

బుగ్గారం ప్రభాతవార్త డిసెంబర్26 :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో యాదవుల సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు .గనవేని మల్లేష్ యాదవ్. జగిత్యాల జిల్లాలో ఉన్న యాదవులందరిని చైతన్య పరచడానికి యాదవ విద్యా వంతులు, మేధావులు అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ జిల్లా ముఖ్య సలహాదారుడు కొలుముల రమణ యాదవ్, రెబ్బాస్ మల్లన్న యాదవ్ సుభాష్ యాదవ్ అన్నారు.. బుధవారం బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లీ ఫంక్షన్ హాల్లో యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని నిర్వహించి యాదవుల చైతన్యం, ఐక్యత, సమస్యల పరిష్కారం సభ్యత్వ నమోదు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు.. అనంతరం సభ్యత్వాలు తీసుకున్న సంఘ సభ్యులకు రసీదులను అందించిన అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు.. యాదవ సంఘం అడహాక్ కమిటీ బుగ్గారాం మండల ఇంచార్జిలుగా..ఎరవేణి వినోద్ యాదవ్, దొరగాండ్ల జగన్ యాదవ్ పెద్దినేని రాజేందర్ యాదవ్, లని అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ప్రకటించారు ... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎరవేణి వినోద్ యాదవ్, పర్మాల రాజ శేఖర్ యాదవ్, చిన్న గంగయ్య యాదవ్, చేదరి మల్లేశం యాదవ్, గంతిలసురేష్ యాదవ్, పర్మాల రాజేష్ యాదవ్, సత్తన్న యాదవ్, పెద్దినేని రాజేష్ యాదవ్, జక్కుల భూమేష్ యాదవ్ మోతుకు మహేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యంతో

## పంచాయతీ కార్యదర్శి మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని బి బి రాజు పల్లి లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తు కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న రాసమల్ల తిరుపతి బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. బిబి రాజు పల్లి గ్రామం లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ పంచాయతీలో స్పృహ తప్పి పడిపోగా తలకు తీవ్ర గాయమై అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం కుదుటపడి విధులకు హాజరై విధులు నిర్వహిస్తుండగా కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా ఇంటి వద్ద ఉండి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు స్నేహితులు తెలిపారు. గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్, రాపెల్లి, నంది పల్లె, గంగాపూర్ గ్రామాలలో కార్యదర్శిగా సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. స్వగ్రామం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గొల్లపల్లి , ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రము తో పాటు మండలం లోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా గుడ్ న్యూస్ చర్చ్ ఆధ్వర్యంలో అగ్గిమల్ల, లోత్తునూర్, రాఘవపట్నం గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని రక్షించుట కొరకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని ,ఆయనను నమ్ముకుంటే స్వర్గం ప్రాప్తిస్తుందని తెలిపారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ నడవాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక ప్రార్థన ల్లో వివిధ గ్రామాల క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

భూపాలపల్లి హై స్కూల్లో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి, ప్రధాన కార్యదర్శి గా కొత్త కుమారస్వామి, ఉపాధ్యక్షులు గా తోట రమ మరియు మార్త రాజేందర్, కోశాధికారిగా తిరుపతయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నక్క తిరుపతి మాట్లాడుతూ పీఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి మాట్లాడుతూ 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేనిచో మినిమం టైం స్కేల్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు కక్షపూరిత రాజకీయమే

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్షపూరిత రాజకీయమేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిత్యం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా దాదాపు 12సెక్షన్‌లు పెట్టారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూకూడా ఈ విధంగా పెట్టలేదని గుర్తు చేశారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో బొమ్మెన కుమార్, నరేందర్, ముక్తామణి గురు స్వాము ల స్వగృహంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురుస్వాములు బ్రహ్మశ్రీ నాగుల మల్యాల వీరాచారి, కట్ట సత్యనారాయణ చారి, గందె వేణు, గంధం పరంధాములు ఆధ్వర్యంలో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, గౌరీ దేవి, శ్రీ చక్ర అర్చన, శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం, మెట్ల పూజ, జ్యోతి ప్రజ్వలన, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. జగిత్యాల శేషు గురుస్వామి ఆర్కెస్ట్రా విభావరి, శ్రీ అయ్యప్ప స్వామి పేట తుల్లి ఆటలు, స్వాముల భజనలు నృత్యాలు, పాటలతో, అయ్యప్ప స్వామి నామస్మరణతో భీమ్ రాజు పల్లి గ్రామం మారుమోగింది. ఈ అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవానికి, పెద్దపల్లి, జగిత్యాల, వేములవాడ జిల్లాకు చెందిన స్వాములుపెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, గాన గంధర్వులు కిష్టంపేట రమేష్ రెడ్డి, గురుస్వాములు చొక్కా రెడ్డి, బొమ్మ రాజేశం, వడ్లకొండ శివ కుమార్, విజ్జుతుల మహేష్, అంజయ్య. భీమ్ రాజు పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సీఎం కప్‌కు ఎంపిక

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల లో చదువుతున్న పదిమంది విద్యార్థులు అథ్లెటిక్స్ ఫుట్ బాల్ హ్యాండ్ బాల్ సాఫ్ట్ బల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, అని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. అథెటిక్స్ విభాగంలో టీ మనోజ్ఞ, 200 మీటర్ ఆర్ పవిత్ర, 3000 మీటర్ 1500 మీటర్ ఓ సౌజ్ఞశ్రీ, ట్రియాథ్లెట్ సి లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరు హనుమకొండలో ఈనెల 31 నుండి జనవరి 2 వరకు జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారు అదేవిధంగా ఫుట్ బాల్ లో బి అశ్రిత, జి అశ్విత, ఎం వైష్ణవి, హర్షిని రచన వీరు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, రాష్ట్ర పోటీలు రంగారెడ్డి జిల్లాలో హకింపేట స్పోర్ట్స్ స్కూల్లో ఈనెల 27 నుంచి 29 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు హ్యాండ్ బాల్ విభాగంలో వైశాలి హనుమకొండలో ఈనెల 27 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుంది ఎంపిక సాఫ్ట్ బాల్ విభాగంలో బి వైష్ణవి, మెదక్ లో రాష్ట్ర పోటీలలో పాల్గొంటుంది ప్రిన్సిపాల్ తెలిపారు వీరు జిల్లా స్థాయి పోటీల్లో చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరచాలని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, ఎం సంజీవరావు, విద్యార్థి తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజ

*భూపాలపల్లి ,డిసెంబర్ 26, ప్రభాతవార్త*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని క్రిష్ణ కాలనీలో గల అయ్యప్ప స్వామీ దేవాలయంలో గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర పద్మ సత్యనారాయణ రావు దంపతులు అయ్యప్ప స్వామి భక్తుల మహా మండల పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులు నిర్వహించిన పూజా కార్యక్రమాలను అధిష్టించి స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తుల ఆధ్యాత్మిక ఆరాధనను అభినందిస్తూ, భక్తి ప్రధానమైన ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి విలువైన మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అపరశబరిమలైలో.. కన్నుల పండుగగా.. మండల పూజ మహోత్సవాలు పరిసమాప్తం

మొదటి పేజి తరువాయి..

ఎక్కడ చూసిన భక్తిబావం కళ్లకు అడుగడుగున దర్శనమిస్తున్నది. అందులో భాగంగానే ఒకనాడు 1980 దశకంలో వేళ్ల మీద లెక్కబెట్టే మాలలు ధరించే అయ్యప్ప స్వాముల సంఖ్య వేళ్లు దాటిపోయాయి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పిలువబడుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం 26 వసంతాలు పూర్తి చేసుకుంది. ప్రతియేట కేరళ రాష్ట్రంలోని పట్టం దిట్ట జిల్లా శబరిమలై కొండల్లో పర్శురాముడు ప్రతిష్టించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఏవిధంగానైతే, శాస్త్రీయుక్తంగా తాంత్రిక పూజ విధానంలో పూజలు నిర్వహిస్తారో.. అ మాదిరిగానే జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు కొనసాగుతున్నాయి. నవంబర్ 16వ తేదిన ప్రారంభమైన మండల పూజ మహోత్సవాలు, డిసెంబర్ 26 గురువారంతో అంగరంగ వైభవంగా మహాగణపతి హోమం, కలశపూజ, అష్టదశ అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అశేశంగా తరలివచ్చిన అయ్యప్ప స్వాములు తొలుత 321కళాశాలతో మహా పూజ నిర్వహించారు. అనంతరం గత 41 రోజులుగా ప్రతినిత్యం నిర్వహిస్తున్న గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అష్టదిక్కుతలలో దేవతమూర్తులకు బలిహారం నిర్వహించారు. " శరభ.. శరభ.. శరభ.. " అన్న మంత్రంతో ఆలయ ప్రాగణం మారుమ్రోగిపోయింది. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ మిశ్ర ఆధ్వర్యంలో స్వామి వారి మూల విగ్రహానికి అశేశంగా తరలివచ్చిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, కళాశాలు స్వామి వారికి గర్బగుడికి చేర్చి, అష్టభిషేకాలు, అత్యంత భకిశ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆ తదుపరి గత నెల 16న ధ్వజం ఆరోహణం జరుగగా, 41 రోజుల అనంతరం వేద మంత్రోశ్చరణల మధ్య ధ్వజం అవరోహణం జరిపించారు. దీనితో మండల పూజ మహోత్సవాలు







పరిసమాప్తం జరిగినట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ వెల్లడించారు. మహాఅన్నదాన కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం పట్టణంలోని వ్యాపార, వాణిజ్య, కర్షక, కార్మిక సబ్బండ వర్గాల భక్తుల సహాకారంతో ఆ రోజుల్లోనే రెండు కోట్ల రూపాయల ప్రజా విరాళాలతో, రాష్ట్రానికే ఆదర్శంగా నిర్మాణం జరిగిన, జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం విగ్రహా ప్రతిష్ట జరిగిన నాటి నుండి 26 సంవత్సరాలుగా భక్తుల సహాకారంతో నిత్య దీప, దూప, నైవేద్యాలు ఆలయంలో లోక కళ్యాణార్ధం అందులో ముఖ్యంగా జమ్మికుంట, దాని పరిసర ప్రాంతాల ప్రజ సంక్షేమం కోసం నిత్యం పూజలు జరుగుతున్నాయని, ప్రతియేట ఆలయంలో జరిగే మండల, జ్యోతి, విషు, ఓనం పూజలతో పాటు వార్షిక పూజలు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి తెలిపారు. గురువారం రాత్రి 26వ మండల పూజ మహోత్సవాల సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజలో అయ్యప్ప స్వాములు పెటతుల్లి ఆటలు ఆడడంతో అయ్యప్ప పడిపూజ మహోత్సవం అంబరాన్నంటే సంబరాలతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గంలోని గురుస్వాములు దండె ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేం ద్ర ప్రసాద్ గురుస్వామి, సామాల ప్రతాప్‌రెడ్డి గురుస్వామి, మామిడాల మనోహార్‌గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, మధు గురుస్వామి, మురళి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఒగ్గు రమేష్ గురుస్వామి, ఒల్లాల దామోదర్ గురుస్వామి, చిని ్నంటి వెంకట్ రెడ్డి గురుస్వామి, ఒడాల శ్రీధర్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామిలతో పాటు వందలాది మంది మాలలు ధరించిన అయ్యప్ప స్వాములతో పాటు సివిల్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాఅన్నదాన కార్యక్రమాలు జనవరి 1వ తారీఖు వరకు ఆలయంలో కొనసాగుతాయని జయేందర్ గురుస్వామి తెలిపారు. మండల పూజ మహోత్సవాలకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా అన్ని విధాల సహకరించిన అయ్యప్ప స్వాములకు, దాతలకు పేరు పేరున చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ అంటే మీ కుటుంబంలో ఒకరు

## పోలీసులు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలీసు విధులు

## జిల్లాలో నేరాల తీరుపై వార్షిక నివేదికను వెల్లడించిన

## జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలో గతంకంటే కేసుల సంఖ్య పెరిగినప్పటికీ శాంతిభద్రత విషయంలో భాగానే ఉందని ..జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.. సమర్థవంతమైన చురుకైన నాయకత్వంతో జగిత్యాల జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు. గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆయన జిల్లా వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 2023లో 4 వేల 999 కేసులు నమోదైతే.. ఈ ఏడాది 5 వేల 9వందల 19 కేసులు నమోదయ్యాయని అన్నారు... అత్యధికంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో 791 కేసులు నమోదవుతే.. అతి తక్కువగా బీర్‌పూర్ స్టేషన్‌లో 120 కేసులు నమోదైనట్లు



వెల్లడించారు.. హత్య కేసులు 28, హత్యాచారా కేసులు గతం కంటే తగ్గాయని ... . రోడ్డు ప్రమాదాలు గతేడాదికంటే తగ్గాయని.. పేర్కొన్నారు



నేరాల నియంత్రణకు సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని దానికి ప్రజలు ఎంతగానో సహాయ సహకారాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు జగిత్యాల, మెటపల్లి డివిజనల్ ఆఫీసర్లు రఘుచందర్, రాములు, సీసీఎస్ సిఐ అరిఫ్ అలీఖాన్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్ తదితరులతో కలిసి జిల్లాలో వివిధ నేరాలకు సంబంధించి క్రైమ్ రేట్ ను విడుదల చేశారు ప్రజల్లో పోలీస్ అంటే స్నేహపూర్వకమైన వాతావరణను కల్పిస్తూ తమ ఇంటి ఎదుట పోలీస్ డిపార్ట్మెంట్ ఉందన్న భరోసా కల్పిస్తూ పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారుణ మర్యాదగా వారి వద్ద నుండి ఫిర్యాదు స్వీకరించి వెంటనే అట్టి సమస్య పరిష్కరించడంలో పోలీస్ సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నారని శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి

**- పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ**

**వేములవాడ, ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది వివరాలు, విధులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తులు, వాహనాలకు వేములవాడకు వస్తుంటాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్‌కు అంతర్గాయం కలగకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేములవాట పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నంది కమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలపైన దృష్టికి వచ్చిందని, ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక నియంత్రణకు, పట్టణ పరిధిలో పలు జంక్షన్‌లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందని, ప్రస్తుత ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతోపాటు 5 మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒక్కసారి అక్కడి పరిస్థితులను పరివీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్లు, తిను బండారాలు

## కిరాణా షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల కరువు

## సామాజిక మాధ్యమాల్లో కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్స్ హల్ చల్

**ఎండపల్లి, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా కాలం చెల్లిన బిస్కట్ల కథ సామాజిక మాధ్యమాల్లో హాల్ చల్ చేస్తుంది, వినియోగదారులు, కాలనిలో ఉండే కిరాణా షాపు లో నుండి మొదలు కొని మార్ట్ లు, సూపర్ మార్కెట్లకు వెళ్లి ప్యాకింగ్ తేదీ ,ముగింపు తేదీ చూసుకోకుండానే వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేయడం హడా విడి జీవితంలో అలవాటుగా మారింది. కిరాణా షాపు ల్లో, అన్ని రకాల జనరల్ సామాగ్రి అప్పుడే తయారైన వస్తువులు దొరుకుతాయని భావిస్తారు. కానీ ఎండపల్లి మండలం లోని గుల్లకోట లో కాలం చెల్లిన బిస్కట్ల ప్యాకెట్ల వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తుంది. స్థానికుల సమాచారం ప్రకారం ఇటీవల ఓ వ్యక్తి పుట్టిన రోజు వేడుకలకు, దగ్గరి బంధు మిత్రులు హాజరై పుట్టిన రోజు కానుకగా ఓ ప్రముఖ కంపెనీ కి చెందిన బిస్కట్ ప్యాకెట్ లు కొనుగోలు చేసి ఇచ్చారు. ఆ మరునాడు ఉదయాన్నే వాటిని తెరిచి చూడగా కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్ లు గా తేలింది. కాలం చెల్లిన బిస్కెట్ ప్యాకెట్లు, తిను బండారాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాలం చెల్లిన బిస్కట్ ప్యాకెట్లు, తిను బండారాలు తిన్నవారికి ఫుడ్ పాయిజన్ అయ్యి వాంతులు విరోచనాలు అయ్యే అవకాశాలు ఉన్నాయనీ ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. వినియోగదారులు ఏ షాప్ లో కొనుగోలు చేసినప్పటికీ వాటిపై ముద్రించిన, ప్రారంభ, ముగింపు తేదీ తప్పనిసరిగా చూసు కోవాలని వినియో గదారులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు కాలం చెల్లిన వస్తువులను ,అమ్ముతున్న షాప్ ల పై, అలాగే కేవలం బిస్కట్ ప్యాకెట్ లె కాలం చెల్లినవా లేక ఇంకా ఏమైనా ఇతరత్రా వస్తువులు కూడా కాలం చెల్లినవా అని అధికారు లు తనిఖీలు నిర్వహించి, నిఘా ఉంచి, వాటిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

